


19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 31 జనవరి 2026 పేజీలు 10

# మహాత్మాగాంధీకి ఘన నివాళులు

## అర్పించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం లంగర్‌హౌజ్‌లోని బాపూఘాట్‌వద్దగల గాంధీ సమాధివద్దకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ,రాష్ట్ర డిప్యూటీ సి.ఎం.భట్టి విక్రమార్క మల్లు,రాష్ట్ర బి.సి. సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్,టి.పి.సి.సి. అధ్యక్షులు బి. మహేష్‌కుమార్‌గౌడ్,ఏమ్మెల్సీ అద్దంకి దయాకర్, బి.సి. కమీషన్ చైర్మన్ నిరంజన్‌లతోకల్సి గాంధీ సమాధివద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రార్ధన మందిరంలో ఏర్పాటు చేసిన సర్వమత ప్రార్ధనలో పాల్గొన్నారు. ఆతర్వాత గాంధీ విగ్రహంవద్ద ముఖ్య అతిథులు పుష్పగుచ్ఛం ఉంచి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రెటరి దాన కిశోర్, హైదరాబాద్‌జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, అడిషనల్ డి.జి. మహేస్ భగవత్,అడిషనల్ డి.సి.పి. తాఫ్సీర్ ఇక్బాల్, బల్దియా కమీషనర్ ఆర్.వి. కర్ణన్,గోల్కోండ జోనల్ కమీషనర్ జి. ముకుందరెడ్డి, మాజీ ఎం.పి. వి. హనుమంతరావు, పర్యాటక,ఆర్.అండ్ బి., మెడికల్ ,బల్దియా,విద్యుత్, పోలీస్,విద్యా శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని జాతిపిత మహాత్మాగాంధీకి ఘనంగా నివాళులు అర్పించారు. ఉన్నతాధికారులు విచ్చేసి, ప్రత్యేకంగా గాంధీ సమాధివద్ద పూలు సమర్పించి,ఘనంగా నివాళులు అర్పించారు. అక్కడినుంచి వారు గాంధీజీ విగ్రహానికి వెళ్ళి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సర్వమత ప్రార్ధన కార్యక్రమంలో పాల్గొని,విద్యార్ధులతో ప్రత్యేకంగా కరచాలనం చేశారు. అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌నుకూడ వారు ప్రత్యేకంగా తిలకించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ, డి.ఏ.ఓ. శ్రీదేవి, గోల్కొండ డివిజన్ తహసిల్దార్ దండు అహల్య తదితరులు పాల్గొన్నారు.



## ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కోసం

# మినీ సీవరేజ్ మాస్టర్ ప్లాన్

- భవిష్యత్ సీవరేజ్ అవసరాలకు తగ్గట్లుగా ప్రణాళిక రూపొందించాలి
- నానక్ రాం గూడ, ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాల్లో పర్యటన
- ముఖ్యమంత్రి ఆదేశాలతో పరిశీలించిన ఎండి అశోక్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నానక్ రాం గూడ, ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతంలో సీవరేజ్ సిస్టమ్ ను మెరుగుపరచడానికి, ట్రంక్ మెయిన్లను అభివృద్ధి చేయడానికి మినీ సీవరేజ్ మాస్టర్ ప్లాన్ రూపొందించాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో గచ్చిబౌలి, నానక్ రాం గూడ, ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాలను ఎండీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా.. అధికారులతో ఈ ప్రాంతాల్లో ప్రస్తుతానికి ఉత్పన్నం అవుతున్న మురుగు, ఇప్పటివరకు ఉన్న సీవరేజ్ లైన్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తు అవసరాలను బట్టి సీవరేజ్ లైన్లను, ట్రంక్ మెయిన్ల అభివృద్ధికి మినీ సీవరేజ్ ప్లాన్ లను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఇప్పటికే ఈ ప్రాంతంలో ఉన్న నాలాలు, వాననీటి కాలువలు, ట్రంక్ మెయిన్ల వివరాలను సేకరించి అధ్యయనం చేయాలని సూచించారు. మిగతా 2లో

# మహాత్మా గాంధీ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం

## ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ ప్రతి ఒక్కరికి ఆదర్శమని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ 78 వ వర్ధంతి పురస్కరించుకొని చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ స్టేడియంలో నిర్వహించిన వర్ధంతి వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్,కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి,హమీద్ పటేల్,నార్నె శ్రీనివాస్ లతో కలిసి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రోడ్డు విస్తరణ, ఫ్లైఓవర్ నిర్మాణం కారణంగా చందానగర్ బస్‌స్టాప్ నుండి తొలగించిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని పీజేఆర్ స్టేడియంలో పునఃప్రతిష్ఠించామని తెలిపారు. అహింస, సత్యం, ధర్మం మార్గాల్లో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహాత్మా గాంధీ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని తెలిపారు. యువత గాంధీ చూపిన మార్గంలో నడిచి దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేట్లరు, నాయకులు ,కార్యకర్తలు, మహిళలు ,కాలనీల అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో వనస్థలిపురం షాపింగ్ కాంప్లెక్స్

- అక్రమ పార్కింగ్‌లు, డ్రైనేజీ, ధూమ పానం సమస్యలు
- పట్టించుకోని అధికారులు – ఎమ్మెల్యే దేవిరెడ్డికి స్థానికుల మొర
- వినతి పత్రం అందజేసి సమస్యలను వివరించిన షాపింగ్ కాంప్లెక్స్ అసోసియేషన్ ప్రతినిధులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃగత 40 సంవత్సరాల క్రితం వనస్థలి వాసుల సౌకర్యార్ధం ఏర్పాటు చేసిన వనస్థలిపురం షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతం సమస్యల వలయంలో చిక్కుకుంది. సుమారు 80 వరకు వ్యాపార, వాణిజ్య సముదాయాలు ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ నేడు అక్రమ పార్కింగ్‌లు, డ్రైనేజీ సమస్యల వలయంలో చిక్కుకుంది. అక్రమ పార్కింగ్‌లు, డ్రైనేజీ సమస్యలు, దూమ పానం సేవించి వారితో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై పలు మార్లు సంబందిత అధికారులకు విన్నవించుకున్నా కూడా సమస్య పరిష్కారం కావడం లేదని స్థానికులు వాపోతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనదారులే మిగతా 2లో

# ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కోసం మినీ సీవరేజ్ మాస్టర్ ప్లాన్

**మొదటి పేజీ తరువాయి :** అలాగే, మూసీ, ఇతర సమీప చెరువుల్లో మురుగు చేరి కలుషితం కాకుండా వర్షపు నీటి కాలువలనుంచి మురుగునీటి పైపు లైన్లను వేరుచేసి 2047 మాస్టర్ ప్లాన్ ఆధారంగా సీవరేజ్ ట్రంక్ మెయిన్ల, సబ్ సీవరేజ్ లైన్ల నిర్మాణంకోసం ప్రతిపాదనను సమర్పించాలని అన్నారు. దీనికై ఓ అండ్ ఎం, ఎస్టీపీ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. దీంతోపాటు నానక్ రాంగూడ ఎస్టీపీ క్యాచ్ మెంట్ ప్రాంతాల్లో ఉత్పన్నమయ్యే మురుగును అంచనావేసి భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఎస్టీపీ సామర్థ్యాన్ని పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎస్టీపీ విభాగ అధికారులకు సూచించారు. గచ్చిబౌలి నుంచి కోకపేట్ పరిసర ప్రాంతాల్లో ఉత్పన్నం అవుతున్న మురుగును కోకాపేట ఎస్టీపీకి తరలించి.. శుద్ధి చేయడానికి సీవర్ ట్రంక్ మెయిన్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు సమర్పించాలి అధికారులను కోరారు. అలాగే కోకపేట్ దిగువనున్న ప్రాంతాలోని మురుగును సమీపంలోని చిత్రపురి, ఇబ్రహీం చెరువు ఎస్టీపీకి మళ్ళించడానికి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. అంతకుముందు నానక్ రాం గూడలోని 4.5 ఎమ్మెల్డీల సామర్థ్యం కలిగిన ఎస్టీపీని సందర్శించారు. మురుగుశుద్ధి ప్రక్రియను పరిశీలించిన ఎండీ..ఎస్టీపీ సామర్థ్యం, శుద్ధి నీటి నాణ్యత తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీప ప్రాంతాల్లోని ఉత్పన్నమయ్యే మురుగును ఈ ఎస్టీపీలో శుద్ధి చేసే సామర్థ్యం ఉందా..? లేకుంటే సామర్థ్యం పెంచడానికి, కొత్త ఎస్టీపీ నిర్మించడానికి సాధ్యసాధ్యాలను అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు.ఎస్టీపీ కార్యాలయం సందర్శించిన ఎండీ అన్నీ ఎస్టీపీల మురుగుశుద్ధి వివరాలను, గణాంకాలను ఎప్పటికప్పుడు నమోదుచేయడానికి ప్రత్యేకమైన యాప్ ను రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. దీనివల్ల ఎక్కడినుంచి అయినా వివరాలను తెలుసుకునే వెసులుబాటు ఉంటుందని అన్నారు. నానక్ రాంగూడ ఎస్టీపీలో శుద్ధి చేసిన నీటిని గోల్ఫ్ కోర్టులో వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అందుకు ఓఆర్ఆర్ వెంట శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయడానికి పైప్ లైన్ నిర్మించడానికి డీపీఆర్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ పైప్ లైన్ తో ఓఆర్ఆర్ చుట్టూ ఉన్న గార్డెనింగ్ కి శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయడానికి సంబంధించిన అధికారులతో మాట్లాడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీజీఎం పద్మజ, జీఎం ఇతర అధికారులు పాల్గొన్నారు

# సమస్యల వలయంలో వనస్థలిపురం షాపింగ్ కాంప్లెక్స్

**మొదటి పేజీ తరువాయి :**

కాకుండా పాదా చారులు కూడా నడవలేని స్థితిలో అక్రమ పార్కింగ్‌లు ఉంటున్నాయని, అక్కడ వాహనాలను పార్కింగ్ చేసే వాహనదారులు సాయంత్రం వరకు వాటిని తమ ఇష్టాను సారంగా పార్కింగ్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో గతంలో 40 ఏళ్ల క్రితం వేసిన డ్రైనేజీ వ్యవస్థ నేటికి అదే ఉండడంతో నిత్యం డ్రైనేజీ మ్యాన్ హోల్స్ పొంగి పొర్లి మురుగునీరు షాపుల ముందు పారుతుందన్నారు. కాంప్లెక్స్‌లోని షాపుల ముందు పదుల సంఖ్యలో యువకులు ధూమపానం సేవిస్తు దుమ్ముర్రేపుతున్నారని వాపోయారు. సమస్యలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న వ్యాపారులు వనస్థలిపురం షాపింగ్ కాంప్లెక్స్‌అసోసియేషన్ ప్రతినిధులు స్థానిక మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, బిఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ అద్యక్షులు చింతల రవికుమార్ సారధ్యంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని శుక్రవారం కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ ప్రాంతంలో పార్కింగ్ కోసం మార్కింగ్ చేయాలని, డ్రైనేజీ పునర్మిర్మాణానికి కృషి చేయాలని, బహిరంగ దూమపానం చేసేవారిని నియంత్రించాలని వారు ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. స్పందించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ట్రాఫిక్, వాటర్ వర్క్స్ అధికారులకు ఫోన్ చేసి ఆ ప్రాంతాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయంలో త్వరలోనే అధికారులతో మరోసారి మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షాపింగ్ కాంప్లెక్స్ అసోసియేషన్ అధ్యక్షులు సంజీవ్‌రావు, జనరల్ సెక్రటరీ విట్టా దూరయ్య, కోశాధికారి నయీమ్, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, గోవర్దన్, లక్ష్మణ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలు స్పూర్తి దాయకం

### కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : సత్యాగ్రహమే ఆయుధంగా అహింసామార్గంలో పొరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా, స్వాతంత్రాలు అందించిన మహనీయుడు మన జాతిపిత మహాత్మాంగాంధీ అని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాబేగం అన్నారు. గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రీనగర్, పర్వత్‌నగర్‌లలో మహాత్మాగాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళిలర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహావ్యక్తి మహాత్మాగాంధీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు, జాహెద్ షరీఫ్ బాబా, ఎస్ఎస్ శ్రీనివాస్‌రావు, కృష్ణారెడ్డి, సుదర్శన్, వెంకటేశ్వర్లు, రవీందర్‌రెడ్డి, కేశవరావు, సాంబయ్య, శ్రీనివాస్ యాదవ్, బంగారు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మహాత్మునికి నివాళులర్పించిన కటికరెడ్డి అరవింద్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమహాత్మాగాంధీ 78 వ వర్ధంతిని పురస్కరించుకొని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి విజయపురి కాలనీ ఫేస్ -1 కాలనీలోని మహాత్మాగాంధీ విగ్రహానికి కాలనీ వాసులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా అరవింద్‌రెడ్డి మాట్లాడుతూ అహింసా వాదంతో దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్ముని ఆశయాలు ఆచరణీయమన్నారు. శాంతి, సామరస్యం కోరిన బాపూజీ స్పూర్తితో నేటి యువత శాంతి సమాజం కోసం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ విష్ణువర్ధన్‌రెడ్డి, కానలీ మాజీ అధ్యక్షులు బేగ్, వైదేహినగర్ నార్త్ కాలనీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు, బిఆర్ఎస్ నాయకులు సంతోష్‌రావు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ జాతిపిత : డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : సత్యాగ్రహమే ఆయుధంగా అహింసామార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా స్వాతంత్రాలు అందించిన మహనీయుడు మన జాతిపిత మహాత్మాంగాంధీ అని ఏఐసీసీ జాతీయ కో-ఆర్డినేటర్ పివి రవిశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎర్రగడ్డ డివిజన్ సారధి సొసైటీ వద్ద సంఘ సంస్కర్త సాయి కుమార్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డాక్టర్ రవిశేఖర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై అక్కడ ఏర్పాటు చేసిన గాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రసంగించారు. ఈ తరానికి గాంధీజీ ఆశయాలు స్పూర్తి దాయకం అని ఆయన చూపిన శాంతి మార్గంలో మనమందరం కలిసి నడవడమే గాంధీజీకి నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘసేవకులు మాచర్ల పీటర్‌పాల్, కాంగ్రెస్ నాయకులు వినోద్ కుమార్, నాగరాజు, భరత్ కుమార్, మోజెస్ స్థానిక యువత పాల్గొన్నారు.

# సమాజ కళ్యాణం కోసం..!!

ముషీరాబాద్ మేజర్ న్యూస్: సమాజ కళ్యాణం కోసం కవిత్వం కథలు రాస్తున్నారు తంగళ్లపల్లి. తెలుగు భాషాభిమానం;మహిళా సాధికారత; ఉగ్రవాదం;ప్రపంచీకరణ వెతలు; పల్లెల నుండి నగరాలు చేరిన జనాల జీవన విధ్వంసం లను కవి అక్షరీకరించారు .తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల బలిదానం పై కవి తీవ్రంగా ఆవేదన చెందాడు. ఈ కవి ప్రకృతి ప్రేమికుడు. చెట్టు ప్రసవించడాన్ని అంటే వసంతాన్ని చూసి సంబర పడతాడు. దళితుల ఆత్మగౌరవం పక్షాన నిలిచాడు ఈ కవి. ఆశలను రేపే వెలుతురు పాటను ఎత్తుకోవాలని భుజం తడుతున్నాడు కవి. ఉద్యమం అనంతరం సాగే పాలనలో తెలంగాణ వికాసాన్ని కోరుతున్నాడు. ప్రజల కళ్యాణం సాగాలని ఆకాంక్షిస్తున్నాడు!తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కొండవీటి గురునాద్ రెడ్డి; జగన్మోహన్ రెడ్డి సోదరుల స్ఫూర్తిని సాహసాన్ని కవిత్వం చేశారు ఈ కవి.! నీ స్నేహం కోసం తరువాత భ్రమర పేరుతొ చారి మరో కదల పుస్తకంతో సాహిత్యంలోకి వస్తున్నట్లు తెలిపారు.

# మౌలిక వసతుల కల్పనకు నావంతు కృషి చేస్తా

**పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

**హైదర్‌నగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**రూ.62.50 లక్షలతో సీసీ రోడ్లు, యుజీడి పనులు ప్రారంభం**



కూకట్ పల్లి మేజర్ న్యూస్, మెరుగైన ప్రజాజీవనానికి అవసరమైన అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ) చైర్మన్ ఆరెకపూడి చెప్పారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి శాతవాహన నగర్, అడ్డగుట్ట కాలనీల్లో రూ.62 లక్షల 50 వేల అంచనా వ్యయంతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణం, భూగర్భ డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులకు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ) చైర్మన్ ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. శేరిలింగంపల్లిని రాష్ట్రంలోనే అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని గాంధీ పేర్కొన్నారు. సీసీ రోడ్లు, యుజిడి వంటి అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతోనే చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడబోమని స్పష్టం చేశారు. పనుల్లో జాప్యం లేకుండా వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

# డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే గాంధీ



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ, సత్య ఎనక్లేవ్, శంకర్ నగర్ కాలనీలో రూ.84 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గాంధీ శుక్రవారం కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి,జలమండలి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, కాలనీల్లో దీర్ఘకాలంగా ఉన్న డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. నిత్యం పొంగే ప్రాంతాలకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టి ప్రజలకు శుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యమని చెప్పారు. ప్రతి కాలనీలో స్వచ్ఛమైన తాగునీటి సరఫరా మెరుగుదలకు కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్, జలమండలి అధికారులు జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, డీజీఎం శ్రీమాన్ నారాయణ, మేనేజర్ శిరీష , నాయకులు, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఎల్లయ్య స్కూల్ నాలెడ్జ్ కార్నివల్



సికింద్రాబాద్ బీజర్ న్యూస్ : సికింద్రాబాద్ మంజు థియేటర్ ప్రాంతంలోని కొత్త ఎల్లయ్య మెమోరియల్ స్కూల్లో ఈ నెల 31, ఫిబ్రవరి 1వ తేదీల్లో నాలెడ్జ్ కార్నివలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జాన్సీ తెలిపారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గణితం, విజ్ఞాన శాస్త్రం, సామాజిక శాస్త్రాలకు సంబంధించి పాఠ్య పుస్తకాల్లోని అంశాలను పిల్లలు స్వహస్తాలతో తయారు చేసిన ప్రాజెక్టులను ఇందులో ప్రదర్శిస్తారని చెప్పారు. చదువుతో పాటు పాఠ్యాంశాన్ని చేతులతో చేసి అర్థం చేసికోవడం ద్వారా వారిలో దానిపై మరింత అవగాహన కలుగడంతో పాటు ఇంకా ఆసక్తి పెంచుకోవడం దాన్ని ఎప్పటికీ గుర్తుంచుకోవడం జరుగుతుం



దన్నారు. ఇందులో నర్సరీ నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులు మూడు సబ్జెక్టుల్లో వీటిని తయారు చేశారని ఆమె వివరించారు. ఈ కార్నివల్



కేవలం తమ పాఠశాల విద్యార్థులకే కాకుండా విజ్ఞానాన్ని అందరికి పంచాలనే ఉద్దేశ్యంతో ఇతర ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులకు కూడా ఆహ్వానిస్తున్నామని చెప్పారు. ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు ఈ కార్నివల్ కొనసాగుతుందని తెలిపారు. ఇందులో అత్యంత ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందిస్తున్నామని చెప్పారు.

# శ్రీశ్రీశ్రీ జగదాంబ దేవాలయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు



కొంపల్లి మేజర్ న్యూస్ : 129 సూరారం డివిజన్ శివాలయ నగర్ లోని శ్రీశ్రీశ్రీ జగదాంబ దేవాలయం 19వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ జగదాంబ (దుర్గాదేవి) అమ్మవారి కృపా కటాక్షాలు, సంపూర్ణ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థాన మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, దొడ్ల ఆంజనేయులు, ఫిరోజ్, కోలా శ్రీకాంత్ ముదిరాజ్, మక్సూద్ అలీ, దేవాలయ కమిటీ అధ్యక్షులు గోపాల్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి శంకర్ పవర్, సభ్యులు వి. లక్ష్మణ్ పవార్, ప్రసాద్ నాయక్, రాజేందర్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ టీన్ పార్లమెంట్‌కు 'ఎంఎస్' విద్యార్థినులు

## -వరుసగా ఐదో ఏడాది అంతర్జాతీయ వేదికకు ఎంపిక

అమీర్ పేట,మేజర్ న్యూస్:ప్రతిష్ఠాత్మకమైన వరల్డ్ టీన్ పార్లమెంట్ 5వ సెషన్‌కు ఎంఎస్ క్రియేటివ్ స్కూల్‌కు చెందిన ఏడుగురు విద్యార్థినులు ఎంపికై అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటారు. ప్రపంచవ్యాప్తంగా ఎంపిక చేసిన యువ ప్రతిభావంతులను ఒకచోట చేర్చే ఈ విద్యార్థి ఆధారిత అంతర్జాతీయ వేదికకు ఎంఎస్ విద్యార్థులు వరుసగా ఐదో ఏడాది కూడా ఎంపిక కావడం విశేషమని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. ఈ ఏడాది ఎంపికైన వారిలో మదిహా ఫాతిమా, సయ్యదా మరియం సుల్తానా, సయ్యదా జైనబ్ కలీమ్ (9వ తరగతి), షిఫా నాజ్ (10వ తరగతి), ఆయేషా ఫాతిమా, సయ్యదా నబీలా రాహత్, లోధి ఆయేషా ఖాన్ (8వ తరగతి) ఉన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ మొజామ్ హుస్సేన్ మాట్లాడుతూ 50 దేశాల నుంచి సుమారు 5 లక్షల మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కఠినమైన ఎంపిక ప్రక్రియలో ఎంఎస్ అకాడమీ నుంచి మొదట 30 మంది షార్ట్‌లిస్ట్ అయ్యారని అన్నారు. అనంతరం గ్లోబల్ ఓటింగ్, మెరిట్ ఆధారిత మూల్యాంకనం ద్వారా ఈ ఏడుగురు తుది స్థానాలను దక్కించుకున్నారని తెలిపారు. ఈ అంతర్జాతీయ వేదిక ద్వారా ప్రపంచ సమస్యలపై అవగాహన పెంచుకుంటూ, సమాజంలో సానుకూల మార్పు కోసం




విద్యార్థులు కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. మెరిట్ ప్రాతిపదికన గ్లోబల్ ఎంపీలుగా ఎంపికైన ఈ విద్యార్థినులు తమ ప్రతిభతో విద్యాసంస్థకు, దేశానికి గర్వకారణంగా నిలిచారని మేనేజ్మెంట్ అభినందించింది.

# యూరోనిక్స్ ఇసిసిఎల్ సీజన్ 3.0 ప్రకటన

## అతిపెద్ద కార్పొరేట్ క్రికెట్ లీగ్ ప్రారంభం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వాష్‌రూమ్ ఆటోమేషన్, కమర్షియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సొల్యూషన్స్‌లో భారతదేశంలో అతిపెద్ద , అత్యంత విశ్వసనీయ బ్రాండ్ అయిన యూరోనిక్స్, క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించేందుకు యూరోనిక్స్ కార్పొరేట్ క్రికెట్ లీగ్ (ఈ సి ఎల్ ఎల్ ) సీజన్ 3.0 తిరిగి ప్రారంభమవుతున్నట్లు గర్వంగా ప్రకటించింది. సంవత్సరాలుగా ECCL ఒక ప్రధాన కార్పొరేట్ క్రీడా వేదికగా రూపాంతరం చెందింది. తొలి రెండు సీజన్ల విజయవంతమైన నిర్వహణ తర్వాత, సీజన్ 3.0 ఇప్పటివరకు జరిగిన వాటిలోనే అతిపెద్ద ఎడిషన్‌గా నిలవనుంది. ఈ టోర్నమెంట్ వచ్చే నెల ఫి 7 మరియు 8 తేదీలలో నిర్వహించబడనుంది. మొత్తం 16 ప్రముఖ కార్పొరేట్ జట్లు పాల్గొని, 15 ఉత్కంఠభరిత మ్యాచ్‌లలో పోటీపడనున్నాయి. జెర్సీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం ఈ ఎస్ బిల్డర్స్ అసోసియేషన్ తెలంగాణ చైర్మన్ అడేపు శ్రీనివాస్ హాజరై, క్రీడల ద్వారా నాయకత్వం మరియు జట్టు బంధం ప్రాముఖ్యతపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.

# .బాపూఘాట్‌లోని గాంధీ సమాధివద్ద గాంధీజీకి ఘనంగా నివాళులు అర్పించిన టిపిసిసి కార్యదర్శి పాశం రాజేందర్ యాదవ్



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం లంగర్‌హౌజ్ బాపూఘాట్‌లోని గాంధీ సమాధివద్ద టి.పి.సి.సి. కార్యదర్శి పాశం రాజేందర్ యాదవ్ పాల్గొని గాంధీ సమాధిపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజేందర్ యాదవ్ మాట్లాడుతూ గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆయన చెప్పారు. దేశంలో ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించేందుకు బి.జె.పి. కుట్రపన్నుతుందని,ఆలాంటి పార్టీలకు దేశ ప్రజలే తగిన గుణపాఠం నేర్పాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని కాపాడవల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. గ్రామీణ పేదల చట్టబద్ధమైన పని హక్కును కేంద్రంలోని ఏన్డీఏ ప్రభత్వం హరించేందుకు ప్రయత్నిస్తుందని ఆయన విమర్శించారు.

# టిఎన్‌జివో జిల్లా కార్యాలయంలో కేంద్ర సంఘం ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి కార్యక్రమం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని టిఎన్‌జివోస్ కేంద్ర సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, డా.ఎస్.ముజీబ్‌హుస్సేనీల ఆధ్వర్యంలో శుక్రవారం నాంపల్లి గృహకల్పలోని యూనియన్ జిల్లా కార్యాలయంలో గాంధీ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర సంఘం నేతలు ప్రత్యేకంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అహింస,సత్యం అనే ఆయుధాలతో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేలా చేసిన మహానీయుడు గాంధీజీఅని,గాంధీజి ఆశయాలను ప్రతి ఒక్కరు స్మరించుకుని,సమాజ సేవలో ఉద్యోగులు కీలక పాత్రను పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ అధ్యక్షులు చావ రవి,కార్యదర్శి లింగారెడ్డి,జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్,కార్యదర్శి కె. శ్రీనివాస్, కె.ఆర్.రాజ్‌కుమార్,ఖాలీద్, వైదిక్,శ్రీధరకేంద్ర సంఘం ప్రతినిధులు కొండల్‌రెడ్డి,గోవర్ధన్‌రెడ్డి,గీతా,ఇతర ఉద్యోగ సంఘాల నేతలు,ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భరత్‌నగర్‌లో మహాత్మా గాంధీకి ఘన నివాళులు

## గాంధీజీ బాటలో యువత నడవాలి : నాగిరెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం భరత్‌నగర్ కాలనీలో గురువారం ఉదయం మహాత్మా గాంధీ 78వ వర్ధంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులర్పించారు. భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి ఆధ్వర్యంలో కాలనీలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పుష్పమాలలు వేసి గాంధీజీకి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్వాతంత్ర్య ఉద్యమంలో పోషించిన కీలక పాత్రను, దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. సత్యం, అహింస అనే ఆయుధాలతో బ్రిటిష్ పాలనను ఎదిరించిన గాంధీజీ బాటలో నేటి యువతీ యువకులు నడవాలని, ఆయన ఆశయాలను జీవితంలో అమలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం , ఉపాధ్యక్షులు నాగేశ్వర్ రావు, వెంకటేశ్వర్లు, వెంకటేష్, చెన్నకేశవులు, మూర్తి, వెంకటేష్ యాదవ్, మధు, బాబు, నరేష్, శ్రీనివాస్ గౌడ్, రామ్ బాబు, డేవిడ్, బాబు, బూచి బాబు, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఎన్‌ఏబీఎల్ గుర్తింపు పొందిన.. మొట్టమొదటి హోమియోపతి బ్రాండ్‌గా 'అద్వెన్ బయోటెక్'

### - ప్రధాని మోదీ 'గ్లోబల్ ఆయుష్' దార్శనికతకు బలం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారతీయ సంప్రదాయ వైద్య రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించబడింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'గ్లోబల్ ఆయుష్' దార్శనికతకు అనుగుణంగా అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఆరోగ్య సంరక్షణ అందించాలన్న సంకల్పానికి నిదర్శనంగా 'అద్వెన్ బయోటెక్' ఎన్‌ఏబీఎల్ (నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్) ప్రమాణాలతో గుర్తింపు పొందిన మొట్టమొదటి హోమియోపతి బ్రాండ్‌గా అవతరించింది. హోమియోపతి మందుల తయారీలో అంతర్జాతీయ స్థాయి కచ్చితత్వం, పారదర్శకతను ప్రవేశపెట్టిన ఈ బ్రాండ్ ఇప్పటికే 'ఆయుష్ ప్రీమియం మార్క్'ను కూడా సొంతం చేసుకుంది. ఈ రెండూ ప్రతిష్టాత్మక గుర్తింపులు సాధించిన ఏకైక సంస్థగా నిలిచింది. ఈ సందర్భంగా అద్వెన్ బయోటెక్ సీఈఓ ఆదేశ్ శర్మ మాట్లాడుతూ సామాన్యులకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఆయుష్ విధానాన్ని సైన్స్, నాణ్యత, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విశ్వసనీయ గ్లోబల్ హెల్త్‌కేర్ సిస్టమ్‌గా మార్చాలన్న ప్రధాని మోదీ ఆకాంక్షకు ఈ విజయం బలాన్ని చేకూరుస్తుందన్నారు. హోమియోపతి ఔషధాల తయారీలో నాణ్యతపై ఉన్న




సందేహాలను నివృత్తి చేస్తూ.. కచ్చితత్వం, పారదర్శకత, విశ్వసనీయతలో అద్వెన్ బయోటెక్ ఒక కొత్త ప్రమాణాన్ని నెలకొల్పిందన్నారు. పరిశోధన ఆధారిత ఫార్ములేషన్లు, నైతిక విలువలు, అధునాతన తయారీ వ్యవస్థలపై ఈ సంస్థ నిరంతరం దృష్టి సారిస్తోందన్నారు. ఈ సర్టిఫికేషన్‌తో అద్వెన్‌లోని ప్రతి పరీక్ష, ప్రతి ప్రక్రియ, ప్రతి మందు ప్రపంచవ్యాప్తంగా ఆమోదించబడిన ప్రోటోకాల్స్ ద్వారా ధృవీకరించబడుతున్నాయని తెలిపారు. దీనివల్ల మెట్రో నగరాల్లోనే కాకుండా, చిన్న నగరాలు, పట్టణాల్లోని రోగులకు కూడా మరింత నాణ్యత, మెరుగైన ఫలితాలు, గొప్ప నమ్మకాన్ని కలిగిస్తాయన్నారు. ప్రజలకు ఇప్పుడు అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో కూడిన హోమియోపతి మందులు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరూ మహాత్మా గాంధీ అడుగు జాడల్లో నడవాలి: కార్పొరేటర్ మేకల సునీత

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీ త రాముయాదవ్ అన్నారు. శుక్రవారం జాతి పిత మహాత్మాగాంధీ వర్ధంతి పురస్కరించు కుని ఈస్ట్ ఇందిరా నెహ్రూ నగర్ లోని మహా త్మా గాంధీ విగ్రహానికి ఆమె పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భం గా కార్పొరేటర్ మేకల సునీతా రాముయాద వ్ మాట్లాడుతూ శాంతియుత మార్గంలో భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకుని వచ్చిన మహనీయుడు మహాత్మాగాంధీ అని ఆయన చేసిన సేవలను స్మరిం చుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## విద్యా వ్యవస్థలో సరికొత్త మార్పులకు శ్రీకారం - జాతీయ స్థాయిలో 'అశ్వ' ప్రారంభం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారతదేశ పాఠశాల విద్యను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పరిశోధనాత్మక దిశగా తీర్చిదిద్దే లక్ష్యంతో 'అశ్వ' (అడ్వాన్స్‌డ్ స్కూల్స్ విజన్ అలయన్స్) ప్రారంభమైంది. ది లారెన్స్ స్కూల్ (లవ్‌డేల్) వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి 'అశ్వ' వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. ఇస్రో మాజీ ఛైర్మన్ల మార్గదర్శకత్వంలో, ప్రముఖ శాస్త్రవేత్తలు, విద్యావేత్తల భాగస్వామ్యంతో ఇది రూపుదిద్దుకుంది. ఇది విద్యార్థులను భావి భారత ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పని చేయనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ డీన్, దివేచా సెంటర్ ఫర్ క్లైమేట్ చేంజ్ ఛైర్మన్ డాక్టర్ ఎస్కే సతీష్, లారెన్స్ స్కూల్ క్యాంపస్‌లో ఒక వాతావరణ ప్రయోగశాలను ప్రారంభించారు. వాతావరణ శాస్త్రం వంటి జాతీయ, అంతర్జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశాలలో విద్యార్థులకు పరిశోధనాత్మక, అనుభవపూర్వక అభ్యాసం అందించడంపై 'అశ్వ'కు ఉన్న నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది. ఈ చొరవ కొన్ని సంవత్సరాల క్రితమే ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ జీ మాధవన్ నాయర్ ప్రధాన పోషకులుగా ప్రారంభమైంది. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) ముసాయిదా కమిటీ ఛైర్మన్ డాక్టర్ కే కస్తూరిరంగన్ మార్గదర్శకత్వం వహిస్తున్నారు. దాదాపు 500 మందికి పైగా సీనియర్ విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్‌ల బృందం 'అశ్వ' మేధోపరమైన, కార్యాచరణ కోర్‌గా పని చేస్తున్నారు. వీరు బోధనా పద్ధతులు, సాంకేతికత, సంస్థాగత పరివర్తనలో లోతైన నైపుణ్యాన్ని అందిస్తారు. జాతీయ విద్యా విధానం కలలుగన్న 'వికసిత్ భారత్' అంటే స్వయం సమృద్ధ, వినూత్నత, కలుపుకొనిపోయే, ప్రపంచవ్యాప్తంగా గౌరవించబడే దేశ నిర్మాణానికి అనుగుణంగా అశ్వ ఈ క్రింది అంశాలపై దృష్టి సారిస్తుంది. ఈ కార్యక్రమంలో పద్మభూషణ్ డాక్టర్ బీ ఎన్ సురేష్, ఛాన్సలర్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్, టెక్నాలజీ, డాక్టర్ ఆర్ రతీష్, డైరెక్టర్ జనరల్, సెంటర్ ఫర్ మెటీరియల్స్ ఫర్ ఎలక్ట్రానిక్స్ టెక్నాలజీ, డాక్టర్ సీ అనంతరామకృష్ణన్, డైరెక్టర్, సీఎస్ఐఆర్ --నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇంటర్ డిసిప్లినరీ సైన్స్ అండ్ టెక్నాలజీ, డాక్టర్ ఎన్వీ చలపతి రావు, డైరెక్టర్, నేషనల్ సెంటర్ ఫర్ ఎర్త్ సైన్స్ స్టడీస్, డాక్టర్ తరుణ్ కుమార్ పంత్, డైరెక్టర్, స్పేస్ ఫిజిక్స్ లాబొరేటరీ, డాక్టర్ సిజా థామస్, వైస్ ఛాన్సలర్, ఏపీజే అబ్దుల్ కలాం టెక్నలాజికల్ యూనివర్సిటీ,డాక్టర్ సంజయ్ బెహారి, డైరెక్టర్, శ్రీ చిత్ర తిరునాళ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ, డాక్టర్ నీరజ్ సక్సేనా, ప్రో-ఛాన్సలర్, జేఐఎస్ యూనివర్సిటీ, ఏఐసీటీఈ మాజీ సలహాదారు, పద్మశ్రీ ఎంసీ దత్తన్, విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ మాజీ డైరెక్టర్ పాల్గొన్నారు.

## ఎయిర్ ఇండియాతో హిందుస్థాన్ గ్రూప్ భాగస్వామ్యం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : హిందుస్తాన్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో భాగమైన హిందుస్తాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, వింగ్స్ ఇండియా 2026 సందర్భంగా ఎయిర్ ఇండియాతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీరింగ్ క్యాడెట్ కార్యక్రమాన్ని ప్రారంభించి, లైసెన్స్ విమాన నిర్వహణ ఇంజినీర్ల తయారుపై దృష్టి సారించనున్నట్లు ప్రకటించారు. బేగంపేట్ విమానాశ్రయంలో నిర్వహించిన ఈ జాతీయ స్థాయి ప్రదర్శనలో ఈ కీలక నిర్ణయం వెలువడింది. ఈ ఒప్పందం ప్రకారం డీజీసీఏ ప్రమాణాలకు అనుగుణంగా ఆమోదం పొందిన హిందుస్తాన్ ఇన్‌స్టిట్యూట్, ఎయిర్ ఇండియా ఎంపిక చేసిన కేటగిరీ బి 1.1 మరియు బి 2 ఇంజినీర్లకు ప్రత్యేక శిక్షణను అందించనుంది. వేగంగా విస్తరిస్తున్న ఎయిర్ ఇండియా విమానాల సంఖ్యకు అనుగుణంగా పెరుగుతున్న నైపుణ్యవంతుల అవసరాన్ని తీర్చడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యంగా ఉంది. వింగ్స్ ఇండియా 2026లో హిందుస్తాన్ గ్రూప్ చురుకైన పాల్గొనడం ద్వారా పైలట్ శిక్షణ, విమాన నిర్వహణ ఇంజినీరింగ్ మరియు ఏవియేషన్ విద్య రంగాల్లో తమ విస్తరణ ప్రణాళికలను ప్రదర్శించింది. ఈ సందర్భంగా గ్రూప్ ఛైర్మన్ డాక్టర్ ఆనంద్ జేకబ్ వర్గీస్ మాట్లాడుతూ, పరిశ్రమ--విద్యా సంస్థల సమన్వయంతో ప్రపంచ ప్రమాణాలకు సరిపడే ఏవియేషన్ నిపుణులను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. ఇదే సమయంలో హిందుస్తాన్ గ్రూప్‌కు చెందిన ఓరియంట్ ఫ్లైట్స్ ఏవియేషన్ అకాడమీ తమ ఫ్లీట్‌లో కొత్త టెక్నామ్ శిక్షణ విమానాన్ని చేర్చినట్లు ప్రకటించింది. శిక్షణ సామర్థ్యాన్ని పెంచి, విద్యార్థుల శిక్షణ కాలాన్ని తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్నట్లు వెల్లడించింది. ఆధునిక అవియోనిక్స్, సిమ్యులేటర్ సదుపాయాలు మరియు సమగ్ర ఏవియేషన్ విద్యా వ్యవస్థతో హిందుస్తాన్ గ్రూప్ దేశంలోనే ప్రముఖ ఏవియేషన్ ఎడ్యుకేషన్ కేంద్రంగా తన స్థాయిని మరింత బలపరిచింది.

## సిసి రోడ్డు పనులు పరిశీలించిన కార్పొరేటర్ 'ప్రేమ్'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని తాళ్లబస్తీ సన్నీ ఎంక్లేవ్ దగ్గర సుమారు 12 లక్షలతో నూత నంగా చేపట్టిన సిసి రోడ్డు పనులను శుక్ర వారం స్థానిక కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అరుణ్ కుమార్, ఆదినారాయ ణ, కృష్ణ, సుధాకర్, కిరణ్, విజయ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## ఎల్ నారాయణ నగర్‌లో నాలా ఆక్రమిత నిర్మాణం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్ డివిజన్ పరిధిలో ఎల్. నారాయణ్ నగర్‌లో ఇష్టానుసారంగా నాలాను ఆనుకొని, స్థానిక చోటామోటా నాయకుల అండతో నిర్మాణం కొనసాగిస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే ఈ నిర్మాణంపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన

## పాల్గొన్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,జలమండలి అధికారులు



మియాపూర్,మేజర్ న్యూస్ : ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని దోవా కాలనీ, శ్రీల గార్డెన్,న్యూ కాలనీ, శ్రీ లక్ష్మీ నగర్, ఎఫ్ సి ఐ కాలనీ,టి.ఎన్ నగర్,ఎం.ఏ నగర్, ప్రశాంత్ నగర్, నాగార్జున ఎనక్లేవ్, బీకే ఎనక్లేవ్, రెడ్డి కాలనీ, మక్త మహబూబ్ పెట్ విలేజ్, కృష్ణ సాయి, జనప్రియ వెస్ట్ సిటీ కాలనీలలో రూ.4 కోట్ల 70 లక్షల 35 వేల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజీ(ఖ+ఐ) పైప్ లైన్ నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,జలమండలి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, డీజీఎం శ్రీమాన్ నారాయణ, మేనేజర్ సునీత రెడ్డి,నాయకులు, కార్యకర్తలు, మహిళలు,కాలనీ వాసులు, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అహింసా మార్గమే దేశానికి దిశా నిర్దేశం చేస్తుంది

## బిఆర్ఎస్ నేత కొలను బాల్ రెడ్డి

అమీర్ పేట,మేజర్ న్యూస్:మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గమే దేశానికి దిశా నిర్దేశం చేస్తుందని బిఆర్ఎస్ సనత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి అన్నారు.సనత్ నగర్ డివిజనులోని శివాజీనగర్ కాలనీలో గాంధీజీ 78వ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.కాలనీ అధ్యక్షుడు ఆర్.రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కొలను బాల్ రెడ్డి ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు.మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ సత్యాగ్రహం,అహింసా మార్గంలో గాంధీజీ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారని గుర్తు చేశారు. శాంతి మార్గంలో ఆయన బ్రిటీషు వారిని ఓడించారన్నారు.ప్రజలందరినీ ఏకతాటిపైకి తెచ్చి సత్యాన్ని బోధించారన్నారు. తద్వారా మత సామరస్యాన్ని,సమాజంలోని బేధ భావాలను నిర్మూలించారన్నారు.కానీ నేటి సమాజంలో హింస,అసహనం పెరుగుతున్నాయన్నారు.వాటిని నివారించడానికి గాంధీజి సిద్ధాంతాలే పరిష్కారమని తెలిపారు.నేటి యువత గాంధీజీ బోధనలను ఆకళింపు చూసిన ఆచరించాలని కోరారు.ఈ



కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సురేశ్ గౌడ్, ఆర్ హనుమంత రావు, బుచ్చిలింగం, వాడకట్టు శ్రీకాంత్ గుప్తా, ఆర్ మహేశ్, ఆర్ శివ, రవిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గంగాధర్ గుప్తా తదితరులున్నారు.

# రాష్ట్రంలో నకిలీ బిసి సర్టిఫికెట్లు పొందుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- అక్రమ బిసి సర్టిఫికెట్లపై రాష్ట్ర ప్రజభుత్వం విచారణ చేపట్టాలి
- సిద్ది రమేష్ యాదవ్‌ను బెదిరించిన వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలి
- బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్న్యూస్ః రాష్ట్రంలో దొంగతనంగా నకిలీ బిసి సర్టిఫికెట్లు పొందుతున్న వారిపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇతర ఉద్యోగాల కోసం కొంతమంది బిసిలు కానీ వ్యక్తులు, నకిలీ బిసి సర్టిఫికెట్లు తీసుకుంటున్న వారిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్ మున్సిపాలిటీ లో రాష్ట్ర బిసి నాయకుడు సిద్ది రమేష్ యాదవ్ పై బెదిరింపులకఉ పాల్పడిన వారిపై పోలీసు అధికారులు వెంటనే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమంగా బిసి సర్టిఫికెట్లు పొందుతున్న వారిపై పూర్తి విచారణ జరపాలని ఈ సందర్భంగా డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు.

# కేసీఆర్‌కు సిట్ నోటీసులపై శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నాయకుల ఆందోళన

హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. ఈ మేరకు శుక్రవారం ఆల్విన్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేసి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ కేసుతో కేసీఆర్‌కు ఎలాంటి సంబంధం లేదని, రాజకీయ కక్షతోనే నోటీసులు జారీ చేస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. తెలంగాణ సాధన కోసం పోరాడిన కేసీఆర్‌పై అక్రమ కేసులు పెట్టడం అన్యాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, చందానగర్ మాజీ కార్పొరేటర్ నవత రెడ్డి తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ



సందర్భంగా "వద్దు రా నాయన కాంగ్రెస్ పాలనా", "రేవంత్ రెడ్డి డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేశారు.

# మెళ్లూరి నవీన్ శర్మ సారధ్యంలో వైభవంగా మహారుద్ర సహిత సహస్ర చండీ యాగం

## పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎంపి ఈటెల, కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు వనపల్లి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃలోక కల్యాణం కోసం, దేశ, రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతు శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో జగన్మాత సేవలో మెల్లూరి నవీన్ శర్మ నిర్వహణలో మహారుద్ర సహిత సహస్రచండీ మహాయాగం వైభవంగా జరుగుతుంది. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్‌లు మొద్దు లచ్చిరెడ్డి, కళ్లెం నవజీవన్ రెడ్డి, బిజెపి రంగారెడ్డిజిల్లా అర్బన్ అద్యక్షులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డిలు హాజరై అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిజెపి కార్యదర్శి కల్లు విష్ణువర్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్లూ క్లౌడ్ సాఫ్టెక్ కొండాపూర్ డయాలిసిస్ కేంద్రంలో అలోట్ వీడియో అనలిటిక్స్

కొండాపూర్,మేజర్ న్యూస్ : ఏఐ ఆధారిత ఎంటర్‌ప్రైజ్ మరియు సైబర్ సెక్యూరిటీ పరిష్కారాలలో ప్రముఖ సంస్థ అయిన బ్లూ క్లౌడ్ సాఫ్టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్ (దీజూూూ), కొండాపూర్ ఏరియా హాస్పిటల్‌లోని రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ (=ూఎజు) డయాలిసిస్ కేంద్రంలో తమ ఫ్లాగ్‌షిప్ యాక్సెస్ జెనీ ూ×శీ వీడియో అనలిటిక్స్ ప్లాట్‌ఫామ్ ను విజయవంతంగా అమలు చేసినట్లు ప్రకటించింది.ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా రోగులు సిబ్బంది కదలికల పర్యవేక్షణ, ముఖ గుర్తింపు ఆధారిత రోగి నిర్ధారణ, డయాలిసిస్ యంత్రాల నుంచి రియల్‌టైమ్ ఆరోగ్య పరామితుల మానిటరింగ్, భద్రతా హెచ్చరికలు వంటి ఆధునిక ఫీచర్లు అందుబాటులోకి వచ్చాయి.సమగ్ర పరీక్షల అనంతరం ఈ వ్యవస్థ పూర్తిస్థాయిలో కార్యాచరణకు సిద్ధంగా ఉందని =ూఎజు అధికారికంగా ధృవీకరించింది. ఈ అమలు ఆరోగ్య రంగంలో డిజిటల్ మార్పును వేగవంతం చేయడంలో దీజూూూ కీలక పాత్రను మరింత బలోపేతం చేస్తుందని సంస్థ తెలిపింది.

# ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల విలేజ్‌లో పరిధిలోని మహాత్మా గాంధీ విగ్రహానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం, సత్యం, త్యాగ భావనలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అమలు చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సమానత్వం, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. గాంధీజీ కలలుగన్న స్వతంత్ర భారతాన్ని నిజం చేయడమే మనందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యకర్మంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్, డా. ఆ.బి.జె.జేమ్స్, డివిజన్ అద్యక్షులు బేకు శ్రీనివాస్, ఎస్.పందరి రావు, సొమన్నగారి శ్రీధర్ రెడ్డి, బి.శివకుమార్, ఎం.డి.లాయక్, ఎం.డి.జాకీర్, సంతోష్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులూ బాలప్ప, రంగన్న, సిద్ధనోల సంజీవ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, ప్రవీణ్ , ఆకుల హరికిరణ్, డి.నాగిరెడ్డి, కరణ్, చందు, రాజు చారి, గఫ్ఫార్, ఖలీమ్ , పెంటయ్య ముదిరాజ్, అనిల్, జి.అంజనేయులు, సంతోష్ చారి, పిట్ల ప్రవీణ్ కుమార్, బి.ఆర్.లక్ష్మణ్, ఆనంద్ కుమార్, బి.దశరథ్, సత్యనారాయణ, సంతోష్ కుమార్లక్ష్మి, నాగలక్ష్మి, రేవతి తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద వ్యతిరేక దినం

## రాజ్యాంగ పరిరక్షణ వేదిక సెక్రటరీ చెన్నోజు శ్రీనివాసులు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃజాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో బాపూజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. మత సామరస్యాన్ని కోరుకున్న మహాత్ముడి ఆశ,ఆశయాలను నేడు మతోన్మాద శక్తులు మత సామరస్యాన్ని దెబ్బ తీస్తు ప్రజలమధ్య విద్వేషాలు రగిలిస్తున్రాని అందుకోసం గాందీ వర్ధంతిని మతోన్మాద వ్యతిరేక దినంగా ప్రజలు పాటించాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక సెక్రటరీ చెన్నోజు శ్రీనివాసులు తెలిపారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడాన్ని రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యతిరేకిస్తు ఆ పథకాన్ని అలాగే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బైండ్ల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నందిగామ వెంకటేష్, యంఆర్‌పిఎస్ అధ్యక్షులు పొట్టపెంజర రమేష్, బుడిగపాక గోవర్దన్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ నగర్ లో రూ 48 లక్షలతో రోడ్డు పనులు ప్రారంభం

## వినాయక్ నగర్ డివిజన్ అభివృద్ధిలో రాజీపడే ప్రసక్తేలేదు: కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగ ర్ డివిజన్ అభివృద్ధిలో రాజీపడే ప్రసక్తేలేదని స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి స్పష్టం చేశారు. శుక్రవారం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ లో రూ 48 లక్షల అంచనా వ్యయ్యంతో గౌరీశంకర్ అపార్ట్మెంట్ నుండి లిటిల్ పీర్ల్స్ హై స్కూల్ వరకు ( మెయిన్) నూతనంగా చేపట్టబోయే రోడ్ పనులకు కొబరి కాయ కొట్టి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొ రేటర్ క్యానం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణంతో నేరెడ్మెట్ నుండి వాయు పురి వెళ్లే ప్రజలకు ఎంతో అనువుగా ఉంటుం దని చెప్పారు. అలాగే ఈ రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి సాధ్యమైనం త త్వరగా పూర్తి చేయాలని కార్పొరేటర్, ఇంజనీరింగ్ అధికారులకు, కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ నవీన్, బీజేపీ నాయకులు ఓం ప్రకాష్, మల్లేష్ యాదవ్, విజయలక్ష్మి, జయమ్మ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుత్తి రాంచందర్, తులసి సురేష్, ఫరీద్, హేమంత్ రెడ్డి, ప్రభా కర్ రెడ్డి, కృష్ణమూర్తి గౌడ్, శేఖర్ గౌడ్, సాయి ముదిరాజ్, జోసెఫ్, దుర్గాసాయి, వినీత్, కాలనీవాసులు పాల్గొన్నారు

# భారతీయ నవల సామూహిక అనుభవానికి ప్రతిరూపం

## ఆధునిక వాస్తవిక కల్పనగా సాహిత్యాన్ని విశ్లేషించిన జేఎన్‌యూ ఆచార్యుడు ప్రొఫెసర్ ఉదయ కుమార్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భారతీయ నవల సామాజిక వాస్తవికత, సామూహిక అనుభవంతో లోతుగా వేళ్లూనుకుందని, ఆధునిక కాలంలో అది "ఆధునిక వాస్తవిక కల్పన" రూపంలో వ్యక్తమవుతోందని న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం ఆచార్యుడు ప్రొఫెసర్ ఉదయ కుమార్ పేర్కొన్నారు.గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌లోని ఆంగ్లం, ఇతర భాషల విభాగాల ఆధ్వర్యం లో 'పరివర్తన దశ: భారతదేశంలో సాహిత్య సంస్కృతులు, సామాజిక--రాజకీయ ఉద్యమాలు' అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ స్థాయి చర్చాగోష్ఠిలో శుక్రవారం ఆయన కీలకోపన్యాసం చేశారు. సాహిత్యాన్ని ఒక స్థిరమైన లేదా పరిమిత అభ్యాసంగా చూడలేమని, అది నిరంతరం పరిణామం చెందుతూ ప్రజాక్షేత్ర విశ్వాసంపై ఆధారపడిన ఆధునిక నిర్మాణంగా రూపుదిద్దుకుందని ఆయన వివరించారు. గత శతాబ్దంన్నర కాలంలో సాహిత్యం అనామక పాఠకులను ఉద్దేశిస్తూ, భౌతిక, సామాజిక, సౌందర్యేతర పరిస్థితుల ప్రభావంతో కొత్త అర్థాలను సంతరించుకుందని తెలిపారు. ఈ అవగాహన సమకాలీన కాలంలో మరింతగా మార్పులకు లోనవుతోందని స్పష్టం చేశారు.మలయాళ సాహిత్యానికి ప్రత్యేక ప్రాధాన్యం మలయాళ సాహిత్యాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించిన ప్రొఫెసర్ ఉదయ కుమార్, ముఖ్యంగా సి. అయ్యప్పన్ రచనలు, దళిత సాహిత్యం భారతీయ సామాజిక వాస్తవికతను ఎలా ప్రతిబింబిస్తున్నాయో విశ్లేషించారు. 'పగటిపూట', 'రాత్రిపూట' కథనాల మధ్య వ్యత్యాసాన్ని వివరిస్తూ, ఈ రచనలు కేరళలోని కుట్టనాడ్ వంటి ప్రాంతాల్లోని కుల అణచివేత, సౌందర్య బానిసత్వం, సామాజిక బాధల చరిత్రలను ఎలా వెలికి తీస్తాయో వివరించారు. ఈ కథనాలు సమాజంలో నెలకొన్న పరిశుభ్రత, జాతిపరమైన ప్రతినిధ్యాలను ప్రశ్నిస్తాయని, ఆధిపత్య సామాజిక ఊహలకు సవాలు చేస్తూ సంక్లిష్టమైన, మూర్తీభవించిన సామాజిక అనుభవాలను వెలుగులోకి తీసుకువస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం తొలుత డాక్టర్ జోమీ అబ్రహం అతిథి పరిచయంతో ప్రారంభమై, ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్ వివరణతో ముగిసింది. జీఎస్‌హెచ్ఎస్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ ధరు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని చర్చలో చురుకుగా పాల్గొన్నారు. ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# జిహెచ్ఎంసి సర్కిల్--52 సూపరింటెండెంట్‌గా టీ.కే. ప్రభాకర్ పదవీ విరమణ

## శుభాకాంక్షలు తెలిపిన కూల్ ఎవరెస్ట్ ఐస్‌క్రీమ్ అధినేత వెంకట రెడ్డి యక్కంటి

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ( కూకట్‌పల్లి జోన్ పరిధిలోని సర్కిల్--52 సూపరింటెండెంట్‌గా సేవలందించిన టీ.కే. ప్రభాకర్ శుక్రవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా కూల్ ఎవరెస్ట్ ఐస్‌క్రీమ్ అధినేత వెంకట రెడ్డి యక్కంటి టీ.కే. ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. జిహెచ్‌ఎంసిలో ఆయన అందించిన సేవలను కొనియాడుతూ, ప్రజా పరిపాలనలో ఆయన చూపిన నిబద్ధత అభినందనీయమని వెంకట రెడ్డి పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం టీ.కే. ప్రభాకర్‌కు ఆరోగ్యం, ఆనందం, దీర్ఘాయుష్షు కలగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.



# కూకట్‌పల్లిలో రోడ్డు భద్రతపై ప్రజల అవగాహన కార్యక్రమం

## గుడ్ సమారిటన్ పథకం ద్వారా ప్రాణ రక్షణే లక్ష్యం.. ట్రాఫిక్ సిఐ తిమ్మప్ప




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నగరంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో, కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై ప్రజల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రమాదాలకు అధికంగా గురయ్యే ప్రాంతంగా గుర్తించబడిన కూకట్‌పల్లి బస్ స్టాప్ సమీపంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ గుడ్ సమారిటన్ పథకంపై కూకట్ పల్లి ట్రాఫిక్ సిఐ తిమ్మప్ప ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదం సంభవించిన వెంటనే గాయపడిన వారికి భయపడకుండా సహాయం చేయాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు. ప్రమాద బాధితులకు సహాయం చేసిన వారికి రూ.5,000 నగదు బహుమతి, అలాగే పోలీస్ విచారణలు, న్యాయపరమైన ఇబ్బందుల నుంచి చట్టపరమైన రక్షణ కల్పిస్తారని స్పష్టంచేశారు. ప్రమాదం జరిగిన సమయంలో చిన్న ఆలస్యం కూడా ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంటుందని, ప్రజలు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి బాధితుల ప్రాణాలను కాపాడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రజల నుంచి కార్యక్రమానికి మంచి స్పందన లభించిందని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. రోడ్డు భద్రత ప్రజలందరి బాధ్యత అని, గుడ్ సమారిటన్ పథకం ద్వారా మరిన్ని ప్రాణాలు కాపాడే అవకాశం ఉందని సిఐ తిమ్మప్ప అభిప్రాయపడ్డారు.

# నివాళి



మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గం ముషీరాబాద్ డివిజన్ లోని బాపూజీ నగర్ లో ఉన్న గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ భారత రాష్ట్ర సమితి రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహా, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కాడబోయిన బాబురావు, సోమన్, అశోక్, టెంట్ హౌస్ శ్రీనివాస్, దీన్ దయాల్ రెడ్డి, శివ ముదిరాజ్, వెంకటేష్, నర్సింగ్ రావు, నాని తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరులకు మియాపూర్ పోలీసులు

## రెండు నిమిషాల మౌనం పాటించి నివాళి అర్పించారు







మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్,మేజర్ న్యూస్ : జనవరి 30 అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఉదయం 11 గంటల నుంచి 2 నిమిషాల పాటు ఎక్కడివారు అక్కడే మౌనం పాటించారు. ట్రాఫిక్ పోలీసులు,లా అండ్ ఆర్డర్ పోలీస్ సిబ్బంది శుక్రవారం మియాపూర్ చౌరస్తా వద్ద,ఆల్విన్ చౌరస్తా వద్ద 2 నిమిషాలు మౌనం పాటించి అమరులకు నివాళి అర్పించారు. 2 నిమిషాలు ట్రాఫిక్ సిగ్నల్ ను కూడా నిలిపివేశారు. సిగ్నల్స్ వద్ద వాహనదారులు సైతం 2 నిమిషాలు మౌనం పాటించారు.

# ఘనంగా మహన్యాస రుద్రాభిషేకం



దుండిగల్ మేజర్ న్యూస్ : బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో మాఘమాస ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర జంగమ పురోహిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ దాసాంజనేయ స్వామి సహిత శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేక పూజా కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. తెలంగాణ జంగమ అర్చకులు స్వామివారి అభిషేక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించగా, అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలయ ధర్మకర్త, మాజీ కౌన్సిలర్ బేమ్మిడి బుచ్చిరెడ్డి హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కాలనీ వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నాణ్యమైన పనులతోనే ప్రమాదాలు తగ్గుతాయి

- నాణ్యమైన పరికరాలనే వాడి అగ్ని ప్రమాదాలు నివారించాలి
- మానవ తప్పిదాలతోనే ప్రమాదాలు
- తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ల 12వ వార్షికోత్సవ మహాసభలో సీఈఐజీ




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : విద్యుత్ శాఖలో అగ్ని ప్రమాదాలు నివారించాలని తెలంగాణ ప్రధాన విద్యుత్ తనిఖీ అధికారి సిహెచ్ కే నందకుమార్ ఆదేశించారు. విద్యుత్ పనులను నాణ్యతగా చేయాలని, అప్పుడే విద్యుత్ శాఖకు నష్టాలు తగ్గుతాయని సిహెచ్ కే నందకుమార్ అన్నారు. శుక్రవారం నాడు తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ల 12వ వార్షికోత్సవ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై -తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ల 2026 డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగులనుద్దేశించి ఆయన మాట్లాడారు. విద్యుత్ ప్రమాణాలు జరగకుండా ఉండాలంటే నాణ్యమైన విద్యుత్ పరికరాలనే వాడాలని సూచించారు. జాగ్రత్తలు పాటిచడం ద్వారనే ఎలక్ట్రికల్ విద్యుత్ ప్రమాదాలను ఆ నివారించగలమన్నారు. నాణ్యతలేని పరికరాలను వాడడం వల్ల అగ్నిప్రమాదాలు పెరుగుతున్నాయని అన్నా రు. విద్యుత్ సరఫరాలో లోపాలను గుర్తించకపోవడం, ఫైర్ ఆడిట్ నిర్వహించక పోవడంతో పాటు మానవత ప్పిదాలు ఇందుకు కారణమవుతు న్నాయి. అగ్ని ప్రమాదాల ఘటనలో ఫైర్ ఎక్సింగ్విషర్ల వంటి పరికరాలు ఏర్పాటు చేయకపోవడంతో మంటలు అదుపు చేయడంలో అలస్యమై ఆస్తినష్టం వాటిల్లుతోందన్నారు. విద్యుత్ మరమ్మ తులు క్వాలిఫైడ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ తో మరియు ఎలక్ట్రి ప్రియన్ తో మాత్రమే చేయించాలన్నారు. అతుకులు కలిగిన విద్యుత్ తీగలు, లూజ్ వైరింగ్ ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జీసీరెడ్డి మాట్లాడుతు సంఘటితంగా ఉన్నప్పుడే సమస్యలను పరిష్కరించు కోగలు గుతామని అన్నారు. తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డు మాజీ సభ్యుడు నక్క యాదగిరి మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే నాణ్యమైన విద్యుత్ పరికరాలను వాడాలని అదేవిధంగా అసోసియేషన్ ఐక్యత ఉన్నప్పుడే సమస్యకు పరిష్కారం మార్గం దొరుకుతుందని ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఉద్దేశించి అన్నారు. విద్యుత్ అధికారుల నుంచి సమస్యలు ఎదురైతే సంఘం దృష్టికి తీసుకుని రావాలని, ఆం దరం ఒక్కటిగా వెళ్లి సమస్యను పరిష్కరించుకు దామన్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు ఎర్తింగ్ పటిష్టంగా ఏర్పాటు చేసుకోవాలని, ఎర్తింగ్ విషయంలో నిర్లక్ష్యం చేస్తే తగిన మూల్యం చెల్లిం చాల్సి వస్తుందని అన్నా రు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నామిని వెంకటేష్ నేత, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. మహేందర్. వి.పెద్ద పుల్లారావు, మస్తాన్. ఏ ఎస్ ఆర్. యు శీను. ప్రేమ్. రాష్ట్ర నాయకులు కే శ్రీనివాస్ .ఎం వెంకటేష్. రాజు మహారాజ్ , మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కనుక చారి. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి. వెంకట్ రెడ్డి చిన్న పుల్లారావు. ప్రదీప్ రెడ్డి, భరత్రెడ్డి, బాల్ రెడ్డి. వివిధ కంపెనీల ప్రతినిధులు కూడా తదితరులు పాల్గొన్నారు.

# యువ మహిళా క్రికెటర్లకు హిమాలయ తోడ్పాటు

## 1 డెర్‌వుమన్ అకాడమీతో ముందడుగు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : యువతులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి తమకు ఇష్టమైన రంగాలలో విజేతలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో 'హిమాలయ వెల్‌నెస్' ముందడుగు వేసింది. జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని '1డెర్‌వుమన్ అకాడమీ'ని ప్రారంభించింది. ఈ అకాడమీ ద్వారా యువ మహిళా క్రికెట్ ఆశావహులను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) మహిళా జట్టు ఆటగాళ్లతో మాట్లాడే అవకాశం కల్పిస్తోంది. వంద మందికి స్కాలర్‌షిప్‌లను కూడా అందించనుంది. క్రికెట్‌కు సంబంధించిన విలువైన సూచనలు, మార్గనిర్దేశం ఒక ఇంటరాక్టివ్ చాట్‌బాట్ రూపంలో అందిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా అకాడమీ ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్స్ అందించనున్నారు. తుది అసైన్‌మెంట్‌నే స్కాలర్‌షిప్ దరఖాస్తుగా పరిగణించనున్నారు. ఈ సందర్భంగా హిమాలయ వెల్‌నెస్ కంపెనీ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ డివిజన్ డైరెక్టర్ రాజేష్ కృష్ణమూర్తి మాట్లాడుతూ హిమాలయలో చేపట్టే ప్రతి కార్యక్రమం స్పష్టమైన ఫలితాలు అందించే లక్ష్యంతో రూపుదిద్దుకుంటుందని తెలిపారు. ఈ అకాడమీ ద్వారా యువతులలో విద్య, ఆత్మవిశ్వాసం, దీర్ఘకాలిక అభివృద్ధికి మద్దతుగా నిలిచే వ్యవస్థాత్మక మార్గాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా హిమాలయ వెల్‌నెస్ బ్యూటీ, పర్సనల్ కేర్ మార్కెటింగ్ డైరెక్టర్ రాగిణి హరిహరన్ మాట్లాడుతూ బాలికలు తమ సొంత ప్రయాణాల్లోనూ మద్దతు పొందాలన్న ఉద్దేశంతో ఈ అకాడమీని ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా హిమాలయ వెల్‌నెస్ బ్యూటీ, ఫేస్ కేర్ జనరల్ మేనేజర్ అభిషేక్ ఆశత్ మాట్లాడుతూ ఈ అకాడమీ కేవలం అవగాహన




కల్పించడానికే పరిమితం కాదన్నారు. డిజిటల్ వేదికకే పరిమితం కాకుండా ఫీమేల్ క్రికెట్ అకాడమీతో కలిసి ఒక ప్రత్యేక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించామన్నారు. ఈ టోర్నమెంట్‌కు 200కు పైగా దరఖాస్తులు వచ్చాయన్నారు. అందులో 25 మంది యువ బాలికలు ఆర్సీబీ జట్టును ప్రత్యక్షంగా కలిసే అవకాశం పొందారన్నారు. మరింత సమాచారం కోసం https://onederwoman.onrender.com ను సంప్రదించవచ్చన్నారు.

# క్యాన్సర్ నిపుణులు,ప్రొఫెసర్లకు ద బెస్ట్ ఆంకాలజిస్ట్ అవార్డ్స్‌కు ఎంపిక



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రం నుండి క్యాన్సర్ వ్యాధి నివారణకై ఎనలేని కృషి చేస్తున్న ప్రముఖ క్యాన్సర్ నిపుణులు, ప్రొఫెసర్లను ద బెస్ట్ ఆంకాలజిస్ట్ అవార్డ్స్ 20-26 కు ఎంపిక చేసామని తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ నేడు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. వచ్చేనెల 4వ తేదీ బుధవారం ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ నివారణకై గత 30 సంవత్సరాలుగా అపారమైన సేవలందిస్తున్న నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ క్యాన్సర్ విభాగం ఆంకాలజీ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి డిపార్ట్మెంట్ ఆఫ్ మెడికల్ ఆంకాలజీ ప్రొఫెసర్ జి. సదాశివుడు, ప్రభుత్వ ఎంఎన్జే ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ మరియు రీజనల్ క్యాన్సర్ సెంటర్ హైదరాబాద్ ప్రొఫెసర్ మరియు హెచ్ ఓ డి డిపార్ట్మెంట్ ఆఫ్ రేడియేషన్ ఆంకాలజీ ప్రొఫెసర్ ఆర్. రఘురామన్ మరియు ప్రభుత్వ ఎంఎన్జే క్యాన్సర్ ఆసుపత్రి డిపార్ట్మెంట్ ఆఫ్ పెయిన్ మరియు పాలియారిటీ మెడిసిన్ ఆంకాలజీ సీనియర్ ప్రొఫెసర్ గాయత్రి పాలట్ లను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 4 వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు నారాయణగూడ వై.యం.సి.ఏ సమీపానగల రాజా బహదూర్ వెంకట్ రామారెడ్డి మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాల ఆడిటోరియంలో జరిగే క్యాన్సర్ వ్యాధి నివారణ, లక్షణాలు అవగాహన సదస్సులో ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా అవార్డులు ప్రదానం చేస్తారని తెలిపారు.

## ఉపాధి శిక్షణ శాఖ డైరెక్టర్ క్రాంతి వెస్లీని కలిసిన టిజిఓ హైదరాబాద్ జిల్లా ప్రతినిధులు



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ అధ్యక్షుడు ఎం బి కృష్ణ యాదవ్, కార్యదర్శి ఎం.ఎ.ఖాదర్, శ్రీమతి క్రాంతి వెస్లీ ఐఏఎస్ డైరెక్టర్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ డిపార్ట్మెంట్ టి.జి.వో హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ డైరీ 2026ను అందజేశారు.కృష్ణ యాదవ్ మాట్లాడుతూ డైరెక్టర్ మేడం గారికి డిపార్ట్మెంటు మరియు హైదరాబాద్ జిల్లా పక్షాన 27 మందికి ట్రైనింగ్ ఆఫీసర్లుగా ప్రమోషన్ ఇచ్చినందుకు కృతజ్ఞత వందనాలు తెలియజేశారు..

## వికెపి సేవా మిత్ర మండలి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ అభయాంజనేయ స్వామి సర్కిల్‌లో గాంధీ విగ్రహానికి వికెపి సేవా మిత్ర మండలి ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వికెపి సేవా మిత్ర మండలి ఫౌండర్ చైర్మన్ ముక్క దేవేందర్ గుప్తా, ఉపాధ్యక్షుడు కొండూరు నాగేశ్వరరావు పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి అహింసా మార్గం, సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయాయని, నేటి యువత మహనీయుల ఆదర్శాలను అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు రాజేందర్, సురేష్, శ్రీను, శివ, సంతోష్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొని గాంధీజీకి నివాళులర్పించారు.

# ఆపదలో ఉన్న వారికి ఆరోగ్య రక్ష

## సీఎం సహాయ నిధి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఆపదలో ఉన్న వారికి ఆరోగ్య రక్షగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిలుస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. చింతల్ డివిజన్ రొడామేస్త్రి నగర్--బి నివాసి మహమ్మద్ అయేషా బేగం భర్త మహమ్మద్ నిజాముద్దీన్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక నాయకుల ద్వారా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని ఆశ్రయించారు. ఈ విషయంపై ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ప్రత్యేక చొరవ తీసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1.75 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన పత్రాలను శుక్రవారం చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో డివిజన్ సీనియర్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా మారుతోందని పేర్కొన్నారు. అవసరమైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీ, కె.పి. వెంకటేష్, బండారు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కుష్ఠు వ్యాధి నిర్మూలనపట్ల తగిన అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కుష్ఠు వ్యాధి నిర్మూలనకు పెద్ద ఏత్తున అవగాహన కల్పించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. శుక్రవారం గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని లంగర్‌హౌజ్‌లోని బాపూఘాట్‌లోని మహాత్మాగాంధీ విగ్రహంవద్ద కుష్ఠు వ్యాధి నిర్మూలనపై ఆమె ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏవరికైనా చర్మంపైన స్పర్శ కోల్పోయిన మచ్చలు ఉండి వాటిని తాకినప్పుడు,దానిమీద నొప్పి కలిగించినప్పుడు తెలియకపోతే వారిని సమీప ఆసుపత్రికి వెళ్ళి డాక్టర్‌ను సంప్రదించి వ్యాధి నిర్ధారణ చేసుకుని తగిన చికిత్స తీసుకోవాలన్నారు. కుష్ఠు వ్యాధిగ్రస్తులను,వ్యాధి కారణంగా అంగ వైకల్యం ఏర్పడిన వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని,ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తి చికిత్స తీసుకోవాలన్నారు. కుష్ఠు వ్యాధిగ్రస్తులను స్వంత కుటుంబ సభ్యులుగా భావించి ఏటువంటి వివక్షత లేకుండా ఉండాలని,కుష్ఠు వ్యాధి అనేది ఓ బ్యాక్టీరియా ద్వారా వచ్చే వ్యాధి అని, ఏండిటీ చికిత్స తీసుకోవడంద్వారా వ్యాధి పూర్తిగా నయం అవుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా వైద్యాధికారులు,ఏఎన్‌ఎం.లు, సిబ్బంది




ఉద్యోగులతోకల్సి గాంధీ విగ్రహంవద్ద వైద్యాధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. వెంకటి, ఆర్డీవో కె. రామకృష్ణ, అదనపు జిల్లా వైద్యాధికారులు,డా. సరస్వతి, డా. మురళీధర్‌రావు, వైద్య సిబ్బంది వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్‌లోని సరోజినీ ఎంక్లవ్ కాలనీలో దాదాపు రూ.20 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరోజినీ ఎంక్లేవ్ కాలనీలో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణ పనులు పూర్తయితే ఇక్కడి ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. అనంతరం సంబంధిత అధికారులకు నిర్మాణ పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వంగా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, హయత్ నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ , కాలనీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు శ్యామ్ ప్రసాద్, ప్రవీణ్, రవీందర్, వెంకటేష్, జాకీర్, రామారావు, ప్రసాద్, సునీల్, గోపాల్, లక్ష్మణ్, అంజి రెడ్డి, నాగి రెడ్డి, బీజేపీ నాయకులు జాంజా నాయక్, ఎర్ర శ్రీకాంత్, బాలు, బీజేవైఎం అధ్యక్షులు అఖిలేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# జనావాసాల మధ్య అక్రమ షెడ్లు, గోదాంల నిర్మాణం

## టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంతో పెరుగుతున్న ప్రమాదాలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సాధారణంగా నివాస భవనాల నిర్మాణానికి జీ ప్లస్ టూ లేదా జీ ప్లస్ ఫైవ్ వరకు మాత్రమే అనుమతులు జారీ చేస్తారు. అయితే జనావాసాల మధ్య భారీ గోదాంలు, షెడ్ల నిర్మాణాలకు స్పష్టమైన అనుమతులు ఉండవు. అలాంటి పరిస్థితుల్లోనూ హైదరాబాద్ కూకట్‌పల్లి, మూసాపేట్, ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండానే భారీ షెడ్ల నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. అడ్డగుట్ట, హబీబ్‌నగర్, అంజయ్యనగర్, భాగ్యనగర్ కాలనీ పరిధుల్లో నివాస ప్రాంతాల మధ్యనే పెద్ద ఎత్తున షెడ్లు, గోదాంల నిర్మాణాలు చేపడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు సాగుతున్నా, సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తుండటం పలు అనుమానాలకు తావిస్తోంది.

**భవిష్యత్తులో ప్రమాదాలు తప్పవా?** .. జనావాసాల మధ్య అక్రమంగా షెడ్లు, గోదాంలు నిర్మించి వివిధ వాణిజ్య కార్యకలాపాలకు వినియోగిస్తే అగ్ని ప్రమాదాలు, నిర్మాణ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అనుమతులు తీసుకొని, అన్ని నిబంధనలు పాటిస్తూ నిర్మించిన భవనాల్లోనే సరైన భద్రతా చర్యలు లేక ప్రమాదాలు జరుగుతున్న పరిస్థితుల్లో, అక్రమంగా నిర్మించిన షెడ్లలో భద్రత



ఎంతమేరకు ఉంటుందన్న సందేహాలు వ్యక్తమవు తున్నాయి. ఈ అక్రమ నిర్మాణాల్లో అగ్నిమాపక అనుమతులు, పార్కింగ్ సదుపాయాలు, రహదారి వెడల్పు, నివాసితుల భద్రత వంటి అంశాలను పూర్తిగా విస్మరిస్తున్నట్లు తెలుస్తోంది. ఫలితంగా భవిష్యత్తులో పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణ చర్యలు తీసుకోవా లని డిమాండ్ జనావాసాల మధ్య అక్రమంగా నిర్మిస్తున్న షెడ్లు, గోదాంలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, నిర్మాణాలను నిలిపివేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు తమ బాధ్యతను గుర్తించి అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఉత్తమ అధికారికి అవార్డు



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఉత్తమ సేవలందిస్తున్న అధికారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉత్తమ అధికారిగా అవార్డును అందజేశారు. ఇటీవల జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో ఉత్తమ అధికారి అవార్డు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అధికారి గణతంత్ర వేడుకలలో నంద్యాల జిల్లా ప్యాపిలి తహసీల్దార్ ఆఫీస్ లో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న పి. సుధాకర్ రెడ్డి అయన చేసిన ఉత్తమ సేవలకు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డును గణతంత్ర వేడుకలలో అందుకున్నారు.

# కుటుంబ సమేతంగా మేడారం వెళ్లిన ఎమ్మెల్యే తలసాని



అమీర్ పేట,మేజర్ న్యూస్:ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగగా ప్రసిద్ధిగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరలో శుక్రవారం భక్తుల సందడి నెలకొంది. ఈ పుణ్యక్షేత్రాన్ని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తన కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. తన కుటుంబం తరపున అమ్మవార్లకు బంగారాన్ని (బెల్లం) సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర ప్రాంగణంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ దంపతులను చూసిన మంత్రి సీతక్క వారిని ఎంతో ఆప్యాయంగా పలకరించారు. ఉభయ కుశలోపరి అనంతరం,జాతర విశేషాలను, భక్తుల కోసం చేసిన ఏర్పాట్లను వారు చర్చించుకున్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని,ప్రజలందరికీ అమ్మవార్ల దీవెనలు అందాలని ఈ సందర్భంగా తలసాని కోరుకున్నారు. జాతరకు భారీగా తరలివస్తున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అధికారులు చేపట్టిన పటిష్టమైన భద్రత, సౌకర్యాల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

# బోరబండ బస్తీ దవాఖానను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లాలోని అన్ని బస్తీ దవాఖానాల్లో వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం బోరబండ వినాయక్‌నగర్‌లోని బస్తీ దవాఖానాను ఆమె సందర్శించి, అక్కడనున్న ఓ.పి. విభాగం, మెడికల్ స్టాఫ్ వివరాలు, మందుల నిల్వలు,ప్రభుత్వంద్వారా అందించే 57 రకాల ల్యాబ్ టెస్ట్‌లను వైద్యాధికారులతో అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్‌గారి ఆదేశాలమేరకు జిల్లాలోని 160 బస్తీ దవాఖానాల్లో ఈనె1 29,30వ తేదిల్లో జిల్లా అధికారులు తనిఖీలు నిర్వహించి ఆసుపత్రుల్లో సౌకర్యాలపై నివేదికలు అందించాలని ఆదేశించడంతో,జిల్లా అధికారులు ఇప్పటివరకు 145కిపైగా ఆసుపత్రులను పరిశీలించి నివేదికలు అందించడం జరిగిందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. వెంకటి,కార్పొరేటర్ హబీబా సుల్తానా, వైద్యాధికారులు డా. మహబూబ్ సుభాన్,డా. మురళీధర్,డా. ప్రియాంకతోపాటు బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా

ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్‌ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# ఆరోగ్య రంగానికి గ్లోబల్ వేదిక హైదరాబాద్

## వాయిసెస్ -- వన్ విజన్'తో ప్రారంభమైన అపోలో ఐహెచ్‌డి - 2026



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రపంచ ఆరోగ్య విధానాలు, వైద్య భద్రత ప్రమాణాలు, ఆధునిక చికిత్సా విధానాలపై కీలక నిర్ణయాలకు హైదరాబాద్ మరోసారి గ్లోబల్ వేదికైంది. అపోలో హాస్పిటల్స్ నిర్వహిస్తున్న 13వ అపోలో ఇంటర్నేషనల్ హెల్త్ డైలాగ్--2026 శుక్రవారం హైటెక్ సిటీలోని నోవోటెల్‌లో ఘనంగా ప్రారంభమైంది.'గ్లోబల్ వాయిసెస్ -- వన్ విజన్' అనే థీమ్‌తో జరుగుతున్న ఈ అంతర్జాతీయ సదస్సుకు ప్రపంచవ్యాప్తంగా విశేష స్పందన లభించింది. వివిధ దేశాల నుంచి ఆరోగ్య మంత్రులు, ప్రముఖ వైద్య నిపుణులు, పాలసీ మేకర్లు, హెల్త్‌కేర్ లీడర్లు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ప్రత్యక్షంగా 5,500 మందికి పైగా ప్రతినిధులు పాల్గొనగా, మరికొందరు ఆన్‌లైన్ ద్వారా ఈ సదస్సును అనుసరిస్తున్నారు. రోగి భద్రత, నాణ్యమైన వైద్య సేవలు, డిజిటల్ హెల్త్, సాంకేతిక ఆవిష్కరణలు, వైద్య వ్యవస్థల బలోపేతం వంటి అంశాలపై ఈ సదస్సులో విస్తృతంగా చర్చలు జరుగుతున్నాయి. భారతదేశంలో అమలవుతున్న వైద్య నమూనాలు ఇప్పుడు ప్రపంచ ఆరోగ్య విధానాలకు దిశానిర్దేశం చేస్తున్నాయని పలువురు వక్తలు స్పష్టం చేశారు.నాలుగు అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లు -- ఒకే వేదికపైఈ హెల్త్ డైలాగ్‌లో భాగంగా ఒకేసారి నాలుగు అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తున్నారు. పేషెంట్ సేఫ్టీ, హెల్త్‌కేర్ ఐటీ, పేషెంట్ అనుభవం, తాజా క్లినికల్ ఆవిష్కరణలపై ప్రపంచ స్థాయి నిపుణులు తమ అనుభవాలను పంచుకుంటున్నారు. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డా. సంగితా రెడ్డి మాట్లాడుతూ,“గత 14 ఏళ్లుగా ఈ హెల్త్ డైలాగ్ ద్వారా సంపాదించిన జ్ఞానాన్ని ప్రపంచంతో పంచుకుంటూ, మొత్తం ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడమే మా లక్ష్యం” అని తెలిపారు. జాయింట్ కమిషన్, జాయింట్ కమిషన్ ఇంటర్నేషనల్ అక్రిడిటేషన్, ఐఎస్క్యూయూఏ, సహా సుమారు 17 అంతర్జాతీయ సంస్థలు ఈ సదస్సుకు మద్దతు అందిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ ఆసుపత్రుల సీఈఓలు కూడా పాల్గొనడం గమనార్హం. ఒక ఆరోగ్యవంతమైన ప్రపంచం -- ఒకే విజన్ లక్ష్యంగా, వివిధ దేశాల గొంతులు హైదరాబాద్ వేదికపై ఒక్కటవడం ద్వారా, భారతదేశం ప్రపంచ ఆరోగ్య రంగంలో తన నాయకత్వాన్ని మరోసారి చాటుతోందని నిర్వాహకులు తెలిపారు

## మహాత్ముడి ఆశయాల స్ఫూర్తితో ముందుకు వెళదాం : కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జాతిపిత మహాత్మగాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోని ముందడుగు వేయాలని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ అన్నారు. శుక్రవారం మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తా సమీపంలోని గాంధీ పార్కులో మహాత్మా గాంధీ విగ్రహానికి ఆయన, కాంగ్రెస్ నాయకు లతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొ రేటర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ స్వాతం త్ర్య సాధనలో మహాత్మాగాంధీ ప్రత్యేక పాత్ర పోషించారన్నారు. స్వేచ్ఛకోసం సత్యం, అహింస మార్గాన్ని ఎంచుకొని ఉద్యమాన్ని ముందుండి నడిపించారన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలు ప్రాణత్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. అలాంటి మహ నీయుల ఆశయాలు విలువల స్ఫూర్తితో నేటి తరం ముందుకు వెళ్ళాలని ఆయన సూచిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీడి సత్యనారాయణగౌడ్,జీఎన్ వీ సతీష్ కుమార్, బాబు, సత్యనారాయణ, గుండా నిరంజన్, ఆశా, రోజా రమణి, వివిధ డివిజన్ ల అధ్యక్షులు నోరిసత్యమూర్తి, జీడి సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, సంతోష్ రాందా స్ ముదిరాజ్,సయ్యద్ మబ్బు, ఫరీద్, బ్రహ్మ య్య,సిరిగిరి రాజు, ఇస్తారీ, కొండాగౌడ్ సురేష్ సింగ్ కన్నెమల్ల, నాగరాజు, నాగేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర జల సంఘ సమావేశాన్ని వ్యతిరేకిస్తున్నాం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎజెండా ఏమీ లేకుండా ఢిల్లీలో ఆంధ్ర జలదోపిడికి మార్గం సుగమం చేసేందుకు శుక్రవారం కేంద్ర జల సంఘ సమావేశం ఏర్పాటు చేయబడిందని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ఆరోపించారు. శుక్రవారం హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో బీసీ నేత కోల జనార్ధన్ తో కలిసి ఆయన మాట్లాడారు. ఆంధ్ర ప్రభుత్వం తెలంగాణలోని గోదావరి నుండి 400 టీఎంసీల జల దోపిడీకి తెరలేపిన నేపథ్యంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరగనున్నదని అన్నారు. నాటి ఉమ్మడి రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి హయాంలో రద్దయిన గోదావరి మల్టీపర్పస్ ప్రాజెక్టు, అప్పర్ కృష్ణ ప్రాజెక్టుల తర్వాత ఇది మరో దోపిడి కుట్రగా అభివర్ణించారు. రేవంత్ రెడ్డి హార్వర్డ్ పర్యటన పచ్చి బూటకం అన్నారు. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వకుండా జరిగే ఎట్టి కేంద్ర జల సంఘ సమావేశానికి హాజరు కాకూడదనే తెలంగాణ కండిషన్ ఏమైందని ప్రశ్నించారు. ఈనెల 28న ఢిల్లీలో జరిగిన సమావేశంలో పోలవరం, నల్లమల సాగర్, బనకచర్ల వంటి ప్రాజెక్టులపై ఆంధ్రకు ఇచ్చిన క్లియరెన్స్ విషయాన్నీ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టలేదని అన్నారు. చంద్రబాబు, అమిత్ షా భేటీలోనే ఈ కుట్రకు శ్రీకారం జరిగిందని ఆయన ఆరోపించారు. ఈ ఒప్పందాల్లో భాగంగా ఫోన్ టాపింగ్ నేరం నుండి కేసీఆర్ ను రక్షిస్తూ, సంతోష్ రావు ని ఇరికించే కుట్ర జరుగుతుందని తెలిపారు. అందుకే బిజెపి పార్టీ సైతం నోరు మెదపడం లేదని చెప్పారు. ఆంధ్ర పాలకులకు తెలంగాణ కె.వి రంగారెడ్డి జోగినపల్లి నరసింహారావు సహకరించినట్లే నేడు రేవంత్ రెడ్డి, చంద్రశేఖర్ సహకరిస్తున్నారని సూచించారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలు ఏకమై చేస్తున్న ఈ మోసాన్ని.. ప్రజలు, ఉద్యమకారులు గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పాలకులకు చులకనగా మారిన ఘట్‌కేసర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రస్తుత పాలకులకు ఘట్కేసర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణం చులకనగా మారిందని, బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే ఘట్కేసర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యేదని ఘట్కేసర్ జేఏసీ నేతలు అన్నారు. శుక్రవారం జేఏసీ ప్రధాన కార్యదర్శి అల్లు కమలాకర్, ఉపాధ్యక్షులు బచ్చు ప్రమోద్ గుప్త, పల్లె విజయ్ లతో కలిసి చైర్మన్ మారం లక్ష్మారెడ్డి బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో విలేకరులతో మాట్లాడారు. గత 15 ఏళ్లుగా రైల్వే బ్రిడ్జి నిర్మాణం సాగుతోందని అన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడంతో ఆ ప్రాంత ప్రజల వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. 2024 డిసెంబర్ 1న 22 రోజుల దీక్ష ఫలితంగా దిగివచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలల్లో పూర్తి చేస్తానని హామీ ఇచ్చింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం పూర్తిచేసిన 80 శాతం బ్రిడ్జిలో, మిగిలిన 20 శాతాన్ని పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదన్నారు. దీంతో కాంట్రాక్టర్ నిర్మాణ పనులను ఆపేసి ఘట్కేసర్ ప్రాంత ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని పేర్కొన్నారు. కనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ మొరను ఆలకించి మిగిలిన 20 శాతం బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కోశాధికారి బచ్చు నగేష్ కుమార్ గుప్తా, కన్వీనర్ ఎండి సిరాజ్, జాయింట్ సెక్రెటరీ కొమ్మిడి విక్రాంత్ రెడ్డి, చీఫ్ అడ్వైజర్ రేసు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కుష్టువ్యాధి నిర్మూలన!!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కుష్టు నివారణ పక్షము జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకుస్పర్శ్ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమము: మన జాతిపిత మహాత్మా గాంధి మాటలలో కుష్టువ్యాధి వైద్యపరమైన సమస్య మాత్రమే కాదు, ఇది సామాజకపరమైన సమస్య, చైతన్యమైన సమాజములో కుష్టు నిర్మూలణ సాద్యము అంటూ ప్రజలందరూ వివక్షను విడనాడి కుష్టువ్యాది నిర్మూలనా ఉద్యమములో పాల్గొన్ననాడే, వ్యాధి పీడితులకు సముచితమైన స్థానమును కల్పించిన నాడే ఈ వ్యాధిని మన సమాజం నుండి దూరం చేయగలము అంటూ తనే స్వయంగా వ్యాధిగ్రస్తులను అక్కున చేర్చుకుని సేవలందించారు ఈ మాటలను చేతలను ఆదర్శంగా తీసుకుని ప్రతి సంవత్సరం గాంధీ వర్ధంతి జనవరి 30న కుష్టు వ్యతిరేక (నిరాకరణ) దినం గాను, జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు కుష్టు వ్యతిరేక (నిరాకరణ) పక్షము గాను మనము పాటించడం జరుగుతున్నది ఇందులో భాగంగా కుష్టు వ్యాధి గురించి అన్ని వర్గాల ప్రజలు లో అవగాహన కల్పించుట కై గ్రామ గ్రామాన ప్రచార ఉద్యమాలు సభలు నిర్వహించడం మన ఆనవాయితీ అలాగే కుష్టు వ్యాధిగ్రస్తులుకు మెరుగైన సేవలు అందించిన వారిని గౌరవించుకోవడం మన ఆనవాయితీ మరియు అందుబాటులో ఉన్న ఎలక్ట్రానిక్ మీడియా ను ముఖ్యముగా ప్రింట్ మీడియాను, సోషల్ మీడియాను వేదికగా చేసుకొని ప్రచార కార్యక్రమాలు జరిపేందుకు మనము ముందుకు సాగు చున్నాము ఇందులో భాగంగా నేడు అనగా 30 జనవరి 2026 లో వేదాశ్రమ్ ఫౌండేషన్ మరియు హిందూ కుష్ఠ నిర్మూలన సంఘ్ ఆధ్వర్యంలో కుష్ఠ వ్యాధి అవగాహన ర్యాలీ, సదస్సులు నిర్వహించారు.ఇందులో పలువురు సాఫ్ట్ వేర్ ఇంజనీర్లుకు అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగింది.డా. జి డి నాయుడు సెక్రటరీ, హిందూ కుష్ఠ నిర్ములనా సంఘ్ మాట్లాడుతూ శరీర ఉపరి తలము, చర్మము పై స్పర్శ లేని గోధుమ రంగు మచ్చ కుష్ఠ వ్యాధి యొక్క ప్రాథమిక చిహ్నం గా గుర్తించి వెంటనే దగ్గర లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రములో ఉచిత బహుళ ఔషధ చికిత్స ద్వారా స్వస్థత పొందడమే కాకుండా ఎటువంటి అంగవైల్యాణికి గురికాకుండా రక్షించు కోవచ్చు అని అన్నారు.వేదాశ్రమ్ ఫౌండేషన్, ఫౌండర్ చైర్మన్ రఘురామ్ మాట్లాడుతువ్యాధి గ్రాస్తులు పట్ల ఎటువంటి వివక్ష, కలంకితభావము చూపకుండా వారు మనలో ఒక భాగమే అని గుర్తు చేస్తూ వారికి అవసరమైన ఫిజియో థెరపీ ఉచిత పాద రక్షకులు తాము అందిస్తున్నామన్నారు.రాధా కిషన్, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ కుష్ఠ వ్యాధి వలన అంగవైకల్యానికి గురైన వారికీ ప్రభుత్వం ఉచిత శస్త్ర చికిత్స కూడ జరిపిస్తున్నదని ఈ సదుపాయాలు అవసరం ఉన్న వారందరు ఉపయోగించు కోవాలన్నారు. వేదాశ్రమ్ సభ్యులురాజేష్, హేమసుందర్, సన్యాసి రావు, రోహిణి, చందన, రవీంద్ర, బాలకృష్ణ, శ్రీనివాస్, కాళిదాసు, దీపక్, రామ్, శ్రావణకుమార్, దుర్గాప్రసాద్, నరసింహ రావు, కృష్ణ, పవన్ కళ్యాణ్, వెంకటరమణ, రమేష్, వంశీ లు పాల్గొన్నారు.అందరు కలసికుష్టు వ్యాధిగ్రస్తులను అక్కున చేర్చుకుంటాము కుష్టు వ్యాధిని అంతమొందిస్తాము అని ప్రతిజ్ఞ చేశారు

## చిన్న మేడారం జాతరను సందర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గొట్టిముక్కుల పెద్ద భాస్కర్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని రంగారెడ్డి నగర్ కమాన్ సమీపంలో కొలువైన చిన్న మేడారం జాతరను మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు , బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కుల పెద్ద భాస్కర్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా వారు సమ్మక్క--సారక్కలను, పగిడిద్దరాజులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. అనంతరం గొట్టిముక్కుల పెద్ద భాస్కర్ రావు మాట్లాడుతూ, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సమ్మక్క--సారక్కలను ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాచర్ల భద్రయ్యతో పాటు ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసులను అభినందించిన అమెరికన్ వైద్యులు



హైదరాబాద్, మేజర్ న్యూస్: అమెరికాలో స్థిరపడిన భారతీయ వైద్యులు, సోదరులు అయిన డా. ప్రసాద్ (నెఫ్రాలజిస్ట్) డా. వాణి (సైకియాట్రిస్ట్), ఆధునిక సాంకేతికతను వినియోగించి గంటల వ్యవధిలోనే మిస్సింగ్ బ్యాగ్ కేసును పరిష్కరించినందుకు---ముఖ్యంగా పంజాగుట్ట పోలీసులను---హైదరాబాద్ సిటీ పోలీసులను ప్రశంసించారు. వైద్యులు భారతదేశానికి వచ్చిన సందర్భంగా జూబ్లీహిల్స్‌లో ఉంటూ, రెండు రోజుల్లో తిరిగి వెళ్లాల్సి ఉంది. ఉదయం 9:00 గంటల సమయంలో పంజాగుట్టలోని చట్నీస్ రెస్టారెంట్‌కు అల్పాహారం కోసం క్యాబ్‌లో వెళ్లారు. భోజనం పూర్తయ్యాక నగదు మరియు ముఖ్యమైన పత్రాలు ఉన్న తమ బ్యాగ్ కనిపించకపోవడాన్ని గమనించారు. రెస్టారెంట్‌లోనూ, పరిసర ప్రాంతాల్లోనూ వెతికినా, ఆ బ్యాగ్ తమ నివాసంలో మర్చిపోయారా, క్యాబ్‌లోనా లేదా రెస్టారెంట్‌లోనా అన్నది నిర్ధారించలేకపోయారు. ఈ విషయమై వారు రిటైర్డ్ డీఎస్పీ ఆర్. రాజేశ్వర్ రావును సంప్రదించగా, ఆయన ఈ సమాచారం పంజాగుట్ట ఏసీపీ పెనుకుల మురళీ కృష్ణకు తెలియజేశారు. ఏసీపీ ఈ కేసును డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ బి. వెంకట్‌కు అప్పగించారు. అదే రోజు ఆయన బదిలీ అయ్యి రిలీవ్ కావాల్సి ఉన్నప్పటికీ, పూర్తి నిబద్ధతతో కేసును స్వీకరించారు. ఇన్‌స్పెక్టర్ వెంకట్, రాజేశ్వర్ రావు సహకారంతో రెస్టారెంట్‌లోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించగా, బ్యాగ్ అక్కడ మర్చిపోలేదని, క్యాబ్‌లోనే మిగిలి ఉండే అవకాశం ఉందని నిర్ధారించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి క్యాబ్ వివరాలు, డ్రైవర్ సమాచారం, బాధితుడి మొబైల్ ఫోన్ డేటాను పోలీసులు విశ్లేషించారు. క్యాబ్ డ్రైవర్ మొదట పోలీసులను తప్పుదారి పట్టిస్తూ అసత్య సమాచారం ఇచ్చి, తన ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేశాడు. అయినప్పటికీ, పోలీసులు అతని ప్రత్యామ్నాయ నంబర్‌ను గుర్తించి, అతన్ని అదుపులోకి తీసుకొని బ్యాగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. మధ్యాహ్నం 1:30 గంటలకు బ్యాగ్ పూర్తిగా సురక్షితంగా లభించింది. అందులో రూ. 50,000 నగదు మరియు ముఖ్యమైన పత్రాలు ఉన్నాయి. హైదరాబాద్ సిటీ పోలీసుల సామర్థ్యం, వృత్తిపరమైన నైపుణ్యం చూసి తాము ఆశ్చర్యపోయామని వైద్యులు తెలిపారు. ఈ దర్యాప్తును పంజాగుట్ట ఏసీపీ పి. మురళీ కృష్ణ పర్యవేక్షణలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ బి. వెంకట్ నిర్వహించగా రిటైర్డ్ డీఎస్పీ ఆర్. రాజేశ్వర్ రావు సహకరించారు. సమయ పరిమితి కారణంగా, 70 ఏళ్ల వయస్సు గల ఫిర్యాదుదారు డా. ప్రసాద్ అధికారిక ఎఫ్ఐఆర్ నమోదు చేయకూడదని నిర్ణయించారు...

# సి.ఎస్.ఆర్ ఫండ్స్‌తో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆధునీకరణ ప్రారంభించిన మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్

కూకట్ పల్లి మేజర్ న్యూస్, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. సేల్స్‌ఫోర్స్ సంస్థ సి.ఎస్.ఆర్ ఫండ్స్‌తో ప్రభాకర్ రెడ్డి నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసి ఆధునీకరించింది. ఈ సందర్భంగా పాఠశాల భవన ప్రారంభోత్సవాన్ని బూరుగుపల్లి రామ్మోహన్ ఆధ్వర్యంలో ఎంపీ ఈటల రాజేందర్ అధికారికంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవం అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందినప్పుడే నాణ్యమైన విద్య సాధ్యమవుతుందన్నారు. ఈ తరహా సి.ఎస్.ఆర్ కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు బలమైన పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కార్పొరేట్ సంస్థలు చేయూతనివ్వడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, సేల్స్‌ఫోర్స్ సంస్థ సి.ఎస్.ఆర్ ఫండ్స్ ద్వారా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సహకరించడం




ప్రశంసనీయమని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలకు ఆధునిక సౌకర్యాలు కల్పించడమే నిజమైన సామాజిక సేవ అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేసిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సికింద్రాబాద్ డివిజన్‌లోని చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఆయనతో పాటు సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్.గోపాలకృష్ణన్ ఇతర సీనియర్ అధికారులు కూడా ఉన్నారు.రైలు అనుసంధానాన్ని మెరుగుపరచడం, ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలను అందించడం, సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ స్టేషన్లలో రద్దీని తగ్గించడం లక్ష్యంగా, హైదరాబాద్ జంట నగరాలలో చర్లపల్లి స్టేషన్‌ను ఇటీవల రూ. 413 కోట్ల వ్యయంతో కొత్త టెర్మినల్ స్టేషన్‌గా అభివృద్ధి చేయబడింది. దీనిలో భాగంగా, కొత్తగా అభివృద్ధి చేసిన చర్లపల్లి టెర్మినల్‌లో పలు రైళ్లకు ఆగే సౌకర్యం కల్పించబడింది. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌లో లోకో పైలట్లు, అసిస్టెంట్ లోకో పైలట్లు, ట్రైన్ మేనేజర్లు మొదలైన రైలు నడిపే సిబ్బందికి రైళ్ల నిర్వహణలో ఏర్పడే అవసరాలను తీర్చడానికి, కొత్త రన్నింగ్ రూమ్, క్రూ లాబీ సౌకర్యాలు కల్పించబడ్డాయి.ఇందుకుగాను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ కొత్త రన్నింగ్ రూమ్ , క్రూ లాబీని ప్రారంభించారు. జనరల్ మేనేజర్ కొత్త రన్నింగ్ రూమ్‌లో అందించిన కంప్యూటరైజ్డ్ బెడ్ ఆక్యుపేషన్, మహిళా సిబ్బందికి ఏర్పాటు చేసిన ప్రత్యేక వసతి, ఎయిర్ కండిషనింగ్, యోగా, ధ్యానం కోసం నిర్మించిన గదులు, మాడ్యులర్ కిచెన్, ఆర్.ఓ ప్లాంట్లు, సిసిటివి నిఘా వంటి సౌకర్యాలను పరిశీలించారు. క్రూ లాబీలోని క్రూ మేనేజ్‌మెంట్ సిస్టమ్, వంటగది, సీటింగ్ ఏర్పాట్లు వంటి సౌకర్యాలను కూడా ఆయన సమీక్షించారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ చర్లపల్లి స్టేషన్‌లోని ఐ.ఓ.ఎచ్ (ఇంటర్మీడియట్ ఓవర్‌హాలింగ్ షెడ్)ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆయన కోచ్ నిర్వహణ సౌకర్యాలను సమీక్షించారు. అధికారులతో భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలపై చర్చించారు. జనరల్ మేనేజర్ షెడ్‌లో ఉన్న ఖాళీ అమృత్ భారత్ రైలు రేక్‌ను తనిఖీ చేసి, కోచ్‌లలో అందించిన కొత్త సౌకర్యాలను సమీక్షించారు. చర్లపల్లి టెర్మినల్‌లోని ప్లాట్‌ఫామ్ నంబర్ 1లో ప్రతిపాదిత కొత్త ఎంట్రీ అలైన్‌మెంట్, అప్రోచ్‌ను సంజయ్ కుమార్ శ్రీవాస్తవ పరిశీలించారు. జనరల్ మేనేజర్ సుస్థిరత, పర్యావరణహిత భవిష్యత్తు కోసం రన్నింగ్ రూమ్ వద్ద మొక్కలు నాటారు.

# మహిళలే తెలంగాణ ప్రగతికి పునాది

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పారిశ్రామిక, వ్యాపార రంగాల్లో పోటీపడి సాధికారత సాధించిన మహిళలే తెలంగాణ ప్రగతికి పునాది అని జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ అన్నారు.ఈమేరకు బంజారా హిల్స్‌లో ప్రముఖ సౌందర్య నిపుణురాలు రమణి పెనుబాల ఏర్పాటు చేసిన మీయోరి సెలూన్ ౘ అకాడమీ ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలకు ఉజ్వలమైన భవిష్యత్తు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దీనికోసం పలు ప్రభావవంతమైన విధానాలను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నాడని అన్నారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం దృఢంగా కృషి చేస్తోందని పేర్కొన్నారు.అకాడమీ నిర్వాహకురాలు రమణి పెనుబాలను అభినందించిన ఎమ్మెల్యే, ఈ సంస్థ ద్వారా



యువతలకు నాణ్యమైన శిక్షణ అందించి వారికి ఉత్తమ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు.రమణి పెనుబాల మాట్లాడుతూ, చర్మ సంరక్షణ, మేకప్ అప్లికేషన్, హెయిర్ స్టైలింగ్, నెయిల్ కేర్, వాక్సింగ్, హెయిర్ ౘ ఫేస్ ట్రీట్మెంట్స్ వంటి కోర్సుల్లో అనుభవజ్ఞులైన బోధకుల పర్యవేక్షణలో ఆచరణాత్మక శిక్షణ అందిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపార వృద్ధి విశ్లేషకులు వేణు కళ్యాణ్, ప్రముఖ సంఘసేవకులు భాను కిరణ్ పసుల, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధ్య రెడ్డి, టీడీపీ ప్రధాన కార్యదర్శి ఏ. విశ్వం తదితరులు పాల్గొన్నారు.

# సాహితీ సేవ!

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తంగళ్ళపల్లి కనకా చారి 9 పుస్తకాలను వెవరించారు.జీవితంలో డబ్బు ప్రాధాన్యతను తెలిపే కవిత్వాన్ని కుబేర స్వప్నాల్ని సాకారం చేసుకోవాలని కోరుతున్నాడు.నోట్ల రద్దు సందర్భాన్ని వెతనల్ని ప్రజల పక్షాన నిల్చి చెప్పాడు ఈ కవి.ఆలోచనల మూలాలను దృక్పథ్థలను పుప్పొడి పాదాలను జీవితంలో చిన్ని ప్రయిత్నాలు ఇచ్చే పెద్ద ఫలితాలను కవి రాశారు.విశ్వ బ్రాహ్మణుల జీవితాలను కవిత్వంగా రాశారు.కవిత్వంలో భావుకత తాత్వికతలు తొంగి చూస్తాయి.లోకం లోకదల్ని సహజంగా వుండే భిన్న వైఖరుల్ని మనిషి దుఃఖం సంతోషాలను కవిత్వీకరించిన తీరు అద్భుతం!!.కథలు రాశారు.కవిత్వంలో ఉండే మార్మికత తాత్వికత లు అర్థం అయ్యేలా కథలు రాశారు.తెలంగాణ ఉద్యమ నేపథ్యం లో కథలు ఉన్నాయి.మానవ సంబధాల్లో ఉండే సున్నితాంశాలను విలువలను రాశారు.యువత తమ గమ్యాలను చేరుకోవడాన్ని తెలిపారు.సహజంగా మంచి మనిషి సహృదయత మంచి జర్నలిస్ట్ టీచర్.. కవిత్వం; కథలు; వ్యాసాలు అందించి తెలుగు సాహిత్యానికి తన వంతు సేవలను అందిస్తున్నాడు తంగెళ్లపల్లి కనకా చారి.కామన్ డయాస్ సంస్థ ; రవ్వలకొండ సంస్థలను స్థాపించి సాహిత్యం వ్యాప్తికి కృషి చేస్తున్నాడు.

## జగద్గిరిగుట్టలో సమ్మక్క--సారక్క మినీ జాతర అమ్మవారిని దర్శించుకున్న రాజకీయ నేతలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, సమ్మక్క--సారక్క జాతర గిరిజన సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని, ప్రజలంతా ఐక్యతతో పాల్గొనడం ఆనందకరమని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తెలిపారు. జగద్గిరిగుట్ట రంగారెడ్డి నగర్ కమాన్ సమీపంలో ఏర్పాటు చేసిన సమ్మక్క--సారక్క మినీ జాతర భక్తిశ్రద్ధల మధ్య కొనసాగింది. ఈ జాతరకు వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, గొట్టుముక్కల పెద్ద భాస్కర రావు, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మాచర్ల భద్రయ్యతో పాటు పలువురు రాజకీయ, నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు సమ్మక్క--సారక్క అమ్మవార్లకు మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రజల క్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం ప్రార్థించారు. జాతర ప్రాంగణంలో సంప్రదాయ వాతావరణం నెలకొనగా, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రౌతు మోహన్ రావు, కరుణాకర్ రావు, రవీందర్, జై కుమార్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు. .

## ప్రగతి పథంలో హయత్ నగర్ డివిజన్ - కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ ప్రగతి పథంలో నడుస్తోందని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన హయత్ నగర్ డివిజన్లోని బంజారా కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.65 లక్షలు మంజూరు కావడంతో సంబంధిత అధికారులు, స్థానికులతో కలిసి సీసీ రోడ్ల నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని, బంజారా కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణంతో ప్రజలకు సంవత్సరాలుగా ఉన్న రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. మంజూరైన నిధులను నాణ్యమైన పనుల కోసం వినియోగించి, పనులు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. స్థానికుల సహకారంతో ప్రతి కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, హయత్ నగర్ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, నాయకులు ఎర్ర శ్రీకాంత్, కాలనీ బీజేపీ నాయకులు జంజ్య నాయక్, బాలు, భారత్,కాలనీవాసులు పాంతు, గశిరం తదితరులు పాల్గొన్నారు.